# జనవాహిని




హైవే పై రెచ్చిపోయిన

## నభా నటేష్..!!

8లో

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -09 గురువారం 14-9-2023 పేజీలు -4. వెల రూ.2/-

## 'ఈసీ చెప్పిన దొంగ ఓట్లు మీవేనా జగన్ గారూ?': గంటా



2లో

## భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..

- నిఫ్టీ 50 మొదటిసారిగా రికార్డ్? స్థాయిలో 20,070
- ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్? 245 పాయింట్లు



2లో

## ఉత్కంఠకు తెర..


పార్లమెంటు ప్రత్యేక సమావేశాల అజెండా విడుదల!



2లో

## చంద్రబాబును సీఐడీ కస్టడీకి ఇవ్వొద్దు..

క్వాష్ పిటీషన్‌పై విచారణ వాయిదా వేసిన ఏపీ హైకోర్టు



అమరావతి, సెప్టెంబర్13 **జనవాహిని** స్కిల్ డవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్టు ఏపీలో హీట్ పుటిస్తోంది. ఈ క్రమంలో సరైన సాక్ష్యాలు లేకుండానే చంద్రబాబుకు జ్యుడిషియల్ రిమాండ్ విధించారంటూ పిటిషన్ వేశారు చంద్రబాబు తరపు లాయర్లు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ ముగిసే వరకూ ఏసీబీ కోర్టులో విచారణ నిలిపివేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. యాంటీ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 13, ఐపీసీ 409లు చెల్లవని.. రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఇటు చంద్రబాబు.. అటు సీఐడీ తరుపున వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.

ఈ నెల 19కి వాయిదా వేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.

అయితే, సీఐడీ కస్టడీకి ఇవ్వొద్దని చంద్రబాబు లాయర్లు కోరగా.. సోమవారం (సెప్టెంబర్ 18) వరకు కస్టడీకి ఇవ్వొద్దని ఏపీహైకోర్టు ఆదేశించింది. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సందర్భంగా.. చంద్రబాబుపై ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని ఆయన తరపున లాయర్లు కోరారు

మిగతా 2లో




## ఇండియా కూటమి మొదటి బహిరంగ సభ అప్పుడే..!

ఇండియా కూటమి సమన్వయ కమిటీ కీలక నిర్ణయం

లోక్ సభ సీటు షేరింగ్ ప్రక్రియ ప్రారంభమైంది

సమన్వయ కమిటీ మీటింగ్‌కు 12 మంది హాజరు.

ఢిల్లీ: **జనవాహిని** ఇండియా కూటమి సమన్వయ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ మొదటి వారంలో మధ్యప్రదే శ్‌లోని భోపాల్‌లో మొదటి బహిరంగ సభను నిర్వహించాలని ప్రకటించింది. ధరల పెరుగుదల, నిరుద్యోగం, బీజేపీ అవినీతి పాలన వంటి ప్రధాన అంశాలను జనంలోకి తీసుకువెళ్లాలని స్పష్టం చేసింది. నేడు ఢిల్లీలో ఇండియా కూటమి సమన్వయ కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని పేర్కొంది. లోక్ సభ సీటు షేరింగ్ ప్రక్రియ ప్రారంభమైందని స్పష్టం చేసింది.కుల గణన అంశంపై నిర్ణయం..జేడీయూ, ఆర్జేడీ ప్రతిపాదించిన కుల గణన సర్వే సమస్యను పరిగణలోకి తీసుకుంటామని ఇండియా కూటమి సమన్వయ కమిటీ నేడు తీర్మానిం చింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ చెప్పా రు.

ఈ రోజు 14 మంది సమన్వయ కమిటీ మీటింగ్‌కు 12 మంది హాజ రయ్యారు.

ఇందులో ప్రధానంగా టీఎంసీ అభ్యర్థి, ఎంపీ అభిషేక్ బెనర్జీ గౌర్హాజరయ్యారు. కుల గణన అంశాన్ని కూటమి చేపట్టడాన్ని టీఎంసీ ఎప్పటి నుంచో వ్యతిరేకిస్తోంది. ఆ పార్టీ సభ్యులు మీటింగ్‌కు హాజరు కానప్పటికీ నేడు ఆ అంశాన్ని చర్చించి, నిర్ణయం తీసుకున్నారు.

## జమ్మూలో ఎన్‌కౌంటర్..

ఉగ్రదాడిలో ఇద్దరు ఆర్మీ అధికారులు, ఒక డీఎస్పీ మృతి



శ్రీనగర్: **జనవాహిని**
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. అనంత్‌నాగ్ జిల్లాలో భద్రతాదళాలపై కాల్పులు జరిపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ ఆర్మీ కర్నల్, మేజర్‌తోపాటు, జమ్మూ పోలీస్‌కు చెందిన డీఎస్పీ స్థాయి అధికారి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు.అనంత్‌నాగ్ జిల్లాలోని కోకర్‌నాగ్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో ఉగ్రవాదులు ఈ భీకర దాడులకు తెగబడ్డారు.అనంత్‌నాగ్ జిల్లాలో అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారనే సమాచారంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. వారిని పట్టుకునేందుకు మంగళవారం రాత్రి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాయి. బుధవారం ఉదయం వరకు ఆపరేషన్ చేపట్టాయి. ఆ సమయంలో భద్రతా దళాలపై ఉగ్రమూకలు దాడులకు తెగబడటంతో పోలీసులు కూడా ఎదురుదాడి జరిపారు.కమాండింగ్ ఆఫీసర్, డీఎస్పీ నేతృత్వంలో భారీ ఎన్‌కౌంటర్ కొనసాగింది.

మిగతా 2లో

## మరో ఇద్దరికి నిఫా వైరస్..

అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం



కోజీకోడ్?,సెప్టెంబర్13 జనవాహిని
ఽరళలో నిఫా వైరస్ వేగంగా? వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. కోజీకోడ్?లో ఇప్పటికే ఇద్దరు మరణించగా.. మంగళవారం మరో ఇద్దరికి నిఫా వైరస్ నిర్ధరణ కావడం వల్ల పొరుగు జిల్లాలైన? కన్నూర్?, వయనాడ్??, మలప్పురం జిల్లాలను రాష్ట్ర ఆరోగ్య శాఖ అప్రమత్తం చేసింది. కోజీకోడ్? మెడికల్ కాలేజీలో 75 ఐసోలేషన్? గదులను సిద్ధం చేసినట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. కోజీకోడ్? జిల్లాలో ఏడు గ్రామపంచాయతీలను కంటైన్?మెంట్?

మిగతా 2లో

## ఆ హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..?

- గాంధీ కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత సూటి ప్రశ్న
- కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు.
-దేశంలోని ముఖ్యమైన అంశాలపై ఏ వైఖరి లేని ఏకైక పార్టీ కాంగ్రెస్సే

జగిత్యాల: **జనవాహిని**మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు దేశంలోని కీలక అంశాలపై మీ వైఖరి ఏమిటని గాంధీ కుటుంబాన్ని, కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సూటిగా ప్రశ్నించారు. దేశంలోని ముఖ్యమైన అంశాలపై ఏ వైఖరి లేని ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని విమర్శించారు.తగదని కాంగ్రెస్ పార్టీకి సూచించారు. బుధవారం రోజున జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల కోసం రెండు రోజుల్లో మొత్తం గాంధీ పరివారం తెలంగాణకు వస్తుంది.



నేను వాళ్లకు ఒకే ప్రశ్న అడుగుతున్నాను. తెలంగాణ డిక్లరేషన్ల పేరిట ఇస్తున్న హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..? తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కలలోనైనా ఊహించగలరా..? ముందు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి తెలంగాణకు రావాలి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సవాలు విసిరారు. మహిళ బిల్లుపై, రైతాంగ అంశాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటని నిలదీశారు.

మిగతా 2లో

## బీజేపీ ఉపవాస దీక్షలో ట్విస్ట్..

రాత్రంత కిషన్‌రెడ్డి దీక్ష అక్కడే!



హైదరాబాద్: **జనవాహిని**
నిరుద్యోగుల సమస్యపై తెలంగాణబీజేపీ తలపెట్టిన ఉపవాస దీక్షలో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద దీక్షకు సమయం మించి పోవడంతో పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.అయితే అక్కడి నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. బీజేపీ కార్యాలయంలో దీక్ష కొనసాగించేందుకు సిద్ధం కాగా.. పార్టీ శ్రేణులు అందుకు తగ్గట్లుగా చర్యలు చేపట్టాయి.ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బుధవారం బీజేపీ చేపట్టిన 24 గంటల ఉపవాస దీక్ష భగ్నం అయ్యింది. దీక్షను భగ్నం చేసిన పోలీసులు.. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని అరెస్ట్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు తీసుకెళ్లే క్రమంలో కిషన్‌రెడ్డి సొమ్మసిల్లిపడి పోయారు. ఆ తర్వాత ఆయన్ని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించినట్లు తెలుస్తోంది.

ఓమిగతా 2లో

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరిట రూ.40 కోట్లకుపైగా మోసం

న్యూఢిల్లీ,సెప్టెంబర్13 కల్నల్‌గా నటిస్తూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఓ రిటైర్డ్ సైనికుడిని ఉత్తరప్రదేశ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ మంగళవారం (సెప్టెంబర్ 12) అరెస్ట్ చేసింది. ఎంతో మంది యువతను మోసం చేసి కోట్ల సొమ్మును కొల్లగొట్టడంతో యూపీలోని గంగా నగర్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసును ఎస్టీఎఫ్ దర్యాప్తు చేస్తోంది. మోసానికి పాల్పడిన నిందితుడు రూ.40 కోట్లకు పైగా ఆస్తులను వెనకేసినట్లు విచారణలో తేలింది. అధికారులు అందించిన సమాచారం ప్రకారం.. ఆర్మీ ఉద్యోగాల పేరిట నిరుద్యోగ యువతకు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు జారీ చేస్తోన్న నకిలీ ఆర్మీ కల్నల్ సత్యపాల్ యాదవ్‌ను ఉత్తరప్రదేశ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (%యాఖీ%) అరెస్టు చేసింది. ఈ కేసులో నకిలీ కల్నల్ సత్యపాల్ యాదవ్‌ను విచారించగా పలు షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఎస్టీఎఫ్‌కి అందిన సమాచారం ప్రకారం నకిలీ కల్నల్ కుటుంబం మొత్తం మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరిట యువతను మోసం చేస్తూ దాదాపు రూ.40 కోట్లకు పైగా విలువైన చర, స్థిరాస్తులను సంపాదించారు. ఈ క్రమంలో దాదాపు 34 మంది నిరుద్యోగ యువతను మోసం చేశారని, ఒక్కొక్కరి నుంచి రూ.10 నుంచి 15 లక్షలు తీసుకున్నట్లు దర్యాప్తులో బయటపడింది. నిందితుడి కొడుకు, కుటుంబం మొత్తం కలిసి ఈ ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కేసు గురించి ఏఎస్పీ, ఎస్టీఎఫ్ బ్రిజేష్ సింగ్ మాట్లాడుతూ..మీరట్‌లోని గంగా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కసేరుబక్సర్ ప్రాంతంలోని నకిలీ కల్నల్ డీఎస్ చౌహాన్ నివాసంపై సోమవారం ఎస్టీఎఫ్ ఆకస్మిక దాడులు చేశారు. బులంద్‌షహర్ జిల్లాకు చెందిన నిందితుడు అసలు పేరు సత్యపాల్ సింగ్ యాదవ్. నిందితుడికి రజత్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. దాడి సమయంలో వీరిద్దరు ఇంట్లో కనిపించలేదు. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సత్యపాల్ పదవీ విరమణ చేసినప్పుడు అతని ఖాతాలో రూ.4 లక్షల 30 వేలు ఉన్నాయి. మోసం చేసి రూ.40 కోట్ల ఆస్తిని సంపాదించాడు. కల్నల్ యూనిఫాం ధరించి మోసాలకు పాల్పడేవాడు. నిందితుడి ఇంటి నుంచి 8 నకిలీ గుర్తింపు కార్డులు, 2 మొబైల్ ఫోన్లు, 5 రబ్బర్ స్టాంపులు, 1 ప్రింటర్, 5 జాయినింగ్ లెటర్లు, 38 స్పీడ్ పోస్ట్ స్లిప్‌లను ఎస్టీఎఫ్ స్వాధీనం చేసుకుంది. వివిధ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను మోసం చేసిన సత్యపాల్ సింగ్ యాదవ్ తనను తాను రిక్రూట్‌మెంట్ బోర్డు కల్నల్‌గా పరిచయం చేసుకునేవాడు. కేవలం 10వ తరగతి మాత్రమే ఉత్తీర్ణుడైన సత్యపాల్ సింగ్ యాదవ్ 1985లో ఆర్మీలో చేరాడు. 2003లో నాయక్ ర్యాంక్‌తో భారత సైన్యంలో పనిచేసి రిటైరయ్యాడు. మూడేళ్ల తర్వాత సత్యపాల్‌కు పక్షవాతం వచ్చింది. ఆ తర్వాత డబ్బు సంపాదించేందుకు మోసాలు ప్రారంభించాడు. దాడి సమయంలో సత్యపాల్ తన ఇంట్లోనే ఉండి సైన్యంలో రిక్రూట్‌మెంట్ గురించి కొంతమంది యువతతో మాట్లాడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సత్యపాల్ కల్నల్ డ్రెస్‌లో కనిపించేవాడు. అక్కడే ఉన్న మరి కొందరు యువకులు ఆర్మీ డ్రెస్‌లో ఉండటంతో బాధితులకు అనుమానం వచ్చేది కాదు. అంతేకాకుండా అతను కల్నల్ నేమ్‌ప్లేట్‌ను కూడా తయారు చేసిపెట్టుకున్నాడు. ఓ వ్యక్తి తన సోదరిని ఆర్మీలో ఎల్‌డీసీ క్లర్క్‌గా రిక్రూట్‌మెంట్ ఇప్పిస్తానని నమ్మబలికి రెండేళ్ల క్రితం నిందితుడికి రూ.16 లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత ఈ ఏడాది మే నెలలో యువకుడి సోదరి పేరు మీద సత్యపాల్ జాయినింగ్ లెటర్ ఇచ్చాడు. ఆ లెటర్ తీసుకుని మే 7వ తేదీన జాయినింగ్ లెటర్‌తో లక్నోలోని రిక్రూట్‌మెంట్ ఆఫీస్ హెడ్ క్వార్టర్‌కు వెళ్లగా ఈ మోసం బయటపడింది. దీంతో అప్రమత్తమైన ఆర్మీ అధికారులు సత్యపాల్ యాదవ్ నివాసంపై దాడి చేసి అరెస్ట్ చేశారు.

# భారీ లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు..

న్యూఢిల్లీ,సెప్టెంబర్13: దేశీయ స్టాక్? మార్కెట్లు వరుసగా తొమ్మిదో రోజు కూడా భారీ లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా నిఫ్టీ 50 మొదటిసారిగా రికార్డ్? స్థాయిలో 20,070 పాయింట్ల వద్ద స్థిరపడింది. దేశీయ వృద్ధిపై మదుపరులు ఆశాజనకం ఉండడంతో దేశీయ మార్కెట్లు వరుస లాభాలను మూటగట్టుకుంటున్నాయి. బొంబాయి స్టాక్? ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్? 245 పాయింట్లు లాభపడి 67,466 వద్ద ముగిసింది. జాతీయ స్టాక్? ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 76 పాయింట్లు వృద్ధి చెంది 20,070 పాయింట్లు వద్ద స్థిరపడింది.

లాభనష్టాలు బుధవారం ప్రధానంగా దేశీయ స్టాక్? మార్కెట్?లోని.. బ్యాంకింగ్, ఎనర్జీ, టెలికాం షేర్స్ భారీగా లాభపడ్డాయి. లాభపడిన షేర్స్? : భారతీ ఎయిర్?టెల్?, టైటాన్?, యాక్సిస్ బ్యాంక్?, ఎస్?బీఐ, ఎన్?టీపీసీ, పవర్?గ్రిడ్?, టాటా మోటార్స్? నష్టపోయిన స్టాక్స్? : ఎం అండ్ ఎం, ఎల్? అండ్ టీ, ఇన్ఫోసిస్?, టీసీఎస్?, మారుతి సుజుకి, ఐసీఐసీఐ బ్యాంక్? ఎఫెక్ట్ పడలేదు! అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల పవనాలు వీచినప్పటికీ.. దేశీయ మార్కెట్లపై అవి పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. ఆగస్టులో దేశీయ రిటైల్? ద్రవ్యోల్బణం 6.83 శాతానికి దిగివచ్చింది. మరోవైపు దేశీయ పరిశ్రమల ఉత్పత్తి భారీగా పెరిగింది. దీనితో భారతదేశ వృద్ధి అంచనాలు చాలా ఆశాజనకంగా మారాయి. అందుకే మదుపరులు స్టాక్? మార్కెట్?లో ఇన్వెస్ట్ చేయడానికి అత్యంత ఉత్సాహం చూపిస్తున్నారు. యూఎస్? ఇన్?ఫ్లేషన్?

డేటా, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్? పాలసీ ప్రకటన కోసం మదుపరులు వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తున్నారు. దీనికి తోడు యూకే ఆర్థిక వ్యవస్థ అస్థిరంగా ఉండడం, క్రమంగా ముడి చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో.. అంతర్జాతీయ మార్కెట్లు తీవ్రమైన ఒడుదొడుకులకు లోనవుతున్నాయని.. ఆర్థిక సియోల్?, షాంఘై, హాంకాంగ్? మార్కెట్లు బుధవారం నష్టాలతో ముగిశాయి. మరోవైపు టోక్యో స్టాక్? మార్కెట్లు మాత్రం లాభాలతో స్థిరపడ్డాయి. బుధవారం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 0.66 శాతం పెరిగాయి. ప్రస్తుతం బ్యారెల్ ముడి చమురు ధర 92.56 డాలర్లుగా ఉంది.

## చంద్రబాబును సీఐడీ కస్టడీకి ఇవ్వొద్దు..

(మొదటి పేజి (తరువాయి)

. యాంటీ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 13 ఐపీసీ 409 చెల్లవని, సాక్ష్యాలు లేకున్నా రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని పిటిషన్‌లో చంద్రబాబు లాయర్లు వివరించారు. అయితే, ఆధారాలతో రిపోర్టు ఇచ్చామని సీఐడీ తరపు లాయర్లు న్యాయస్థానానికి వాదనలు వినిపించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై విచారణ సందర్భంగా.. సీఐడీ తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అయితే కేసు ప్రాథమిక దశలో ఉందని.. కౌంటర్ దాఖలుకు టైమ్ కావాలని ఏఏజీ

సుధాకర్ రెడ్డి వివరణ ఇచ్చారు. కోర్టు నెం 4లో చంద్రబాబు కేసులో 17 ఏ పై పోటాపోటీ వాదనలు కొనసాగాయి. అనంతరం ధర్మాసనం కౌంటర్ పిటీషన్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. ఈ కేసులో పూర్తి వాదనలు వినాల్సి ఉందని.. కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలంటూ ధర్మాసనం పేర్కొంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంపై చంద్రబాబు తరుపు న్యాయవాదులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ పై విచారించిన ధర్మాసనం పూర్తి వాదనలు వినాల్సి ఉందని పేర్కొంది.. ఈ మేరకు కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది.

## ఇండియా కూటమి మొదటి బహిరంగ సభ అప్పుడే..!

(మొదటి పేజి (తరువాయి)

కుల గణన అంశాన్ని బిహార్‌లోని జేడీయూ, ఆర్జేడీలు ముందుకు తీసుకువచ్చాయి. జులైలో జరిగిన ఇండియా కూటమి మీటింగ్‌లోనే ఈ అంశంపై పోరాడాలని కూటమికి అభ్యర్థనలు వచ్చాయి. కానీ కూటమిలోని టీఎంసీ దీనిని వ్యతిరేకించింది. అటు.. సీటు షేరింగ్ అంశంలోనూ టీఎంసీ చీఫ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో సీటు షేరింగ్ చేసే ప్రసక్తే లేదని అన్నారు.నేడు సాయంత్రం ఇండియా కూటమి సమన్వయ కమిటీ సమావేశమయింది. సమన్వయ కమిటీ ఢిల్లీలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నివాసంలో భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో సీట్ షేరింగ్ , ఎన్నికల ప్రచారం తదితర అంశాలపై చర్చించారు లోక్‌సభ సీట్ షేరింగ్ ప్రారంభమైందని, త్వరలో పూర్తి నిర్ణయం తీసుకుంటామని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా తెలిపారు. జాయింట్ పబ్లిక్ ర్యాలీ భోపాల్‌లో నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

## జమ్మూలో ఎన్‌కౌంటర్..

(మొదటి పేజి (తరువాయి)

ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు (19ఆర్‌ఆర్) చెందిన కమాండింగ్ అధికారి మన్‌ప్రీత్ సింగ్, ఆర్మీ మేజర్ మనోజ్ ఆశీష్ ధోన్‌చక్, జమ్మూకశ్మీర్ పోలీసుకు చెందిన డీఎస్పీ స్థాయి అధికారి హుమన్యూన్ ముజాహిల్ భట్ తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని రక్షించేందుకు అదనపు బలగాలు ప్రయత్నించినప్పటికీ.. ఉగ్రవాదులు నుంచి తీవ్ర స్థాయిలో కాల్పులు కొనసాగడంతో వారిని తరలించడం సాధ్యం కాలేదు. దీంతో ముగ్గురు అధికారులు ప్రాణాలు కోల్పోయినట్లు జమ్మూ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమైనట్లు తెలిపారు.

## మరో ఇద్దరికి నిఫా వైరస్..

(మొదటి పేజి (తరువాయి)

జోన్?లుగా ప్రకటించినట్లు వీణా జార్జ్ అసెంబ్లీలో చెప్పారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 16 కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరోగ్య శాఖ బృందం మంగళవారం రాత్రి.. కోజీకోడ్?లో సమీక్ష నిర్వహించిందని పేర్కొన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ(ఎన్?ఐవీ) బృందాలు బుధవారం కేరళకు చేరుకుంటామని అన్నారు. కేరళలో నిఫా వైరస్?లో కనిపించే వేరియంట్?.. బంగ్లాదేశ్ వేరియంట్? అని వీణా జార్జ్ పేర్కొన్నారు. 'కేరళలో కనిపించే నిఫా వైరస్ జాతి బంగ్లాదేశ్ వేరియంట్. ఇది మనిషి నుంచి మనిషికి వ్యాపిస్తుంది. మరణాల రేటు తక్కువగా ఉంది. ఈ వేరియంట్ వ్యాప్తి కూడా తక్కువగానే ఉంది. కంటైన్?మెంట్ జోన్?లను గుర్తించడం, కాంటాక్ట్ ట్రేసింగ్, ఐసోలేషన్ గదుల ఏర్పాట్లు వంటి చర్యలు తీసుకుంటున్నాం.' అని వీణా జార్జ్ తెలిపారు. మరోవైపు.. కోజికోడ్ పరిధిలోని ఏడు గ్రామ పంచాయతీలను కంటైన్‌మెంట్ జోన్‌లుగా ప్రకటిస్తూ ఆ జిల్లా కలెక్టర్ గీత ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక దూరాన్ని పాటించాలని ఆమె కోరారు. కంటైన్‌మెంట్ జోన్‌లలో మాస్క్‌లు, శానిటైజర్లు వాడాలని ప్రజలకు సూచించారు. కోజీకోడ్‌లో ఇటీవల రెండు అసహజ మరణాలు సంభవించాయి. జ్వర సంబంధిత లక్షణాలతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ.. ఆగస్టు 30న ఒకరు, సెప్టెంబరు 11న ఇంకొకరు మరణించారు. నిఫా వైరస్ అనుమానంతో బాధితుల నమూనాలు సేకరించి పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. తాజాగా వారు 'నిఫా'తోనే మృతి చెందినట్లు నిర్ధరణ అయ్యింది. మరో ఇద్దరికి వ్యాధి నిర్ధరణ పరీక్షలు నిర్వహించగా.. వారికి నిఫా వైరస్ సోకినట్లు మంగళవారం తేలింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది.

## ఉత్కంఠకు తెర.. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల అజెండా విడుదల!

దిల్లీ : కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ సమావేశాల అజెండా ఏమిటో ఇంతవరకు వెల్లడించకపోవడంపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల అజెండా వెల్లడించింది.ఈనెల 18న ప్రారంభమయ్యే తొలి రోజు సమావేశాల్లో 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రయాణంపై చర్చించనున్నట్టు లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు వేర్వేరుగా బులెటిన్లు విడుదల చేశాయి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎన్నికల కమిషనర్ల నియామకాలను నియంత్రించేలా కేంద్రప్రభుత్వం కొత్త బిల్లును ఆగస్టు 10న రాజ్యసభలో ప్రవేశపెట్టింది. నియామక ప్యానెల్‌లో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన కేంద్ర కేబినెట్ మంత్రి ఒకరు సభ్యులుగా ఉంటారని బిల్లులో పేర్కొన్నారు. కమిటీ నుంచి సీజేఐను తొలగించనున్నట్లు చెప్పడంతో ఈ నియామక ప్రక్రియ వివాదాస్పదమైంది.

ఆ బిల్లుతో కలిపి నాలుగు ముఖ్యమైన బిల్లులను ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ద అడ్వొకేట్స్ (సవరణ) బిల్లు, ద ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుల గురించి చర్చిస్తారని సమాచారం. వీటిని ఆగస్టు 3న రాజ్యసభలో ఆమోదించారు. మరోవైపు ద పోస్టాఫీసు బిల్లు-2023పై చర్చకు రాజ్యసభ ఎంపీలు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి పౌరస్మృతిపై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 18న పాత భవనంలోనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని 19 నుంచి నూతన పార్లమెంట్ భవనంలో సమావేశాలు కొనసాగే అవకాశముంది.

## 'ఈసీ చెప్పిన దొంగ ఓట్లు మీవేనా జగన్ గారూ?': గంటా

విశాఖపట్నం: ఎన్నికల సంఘం చెప్పిన దొంగ ఓట్లు మీవేనా జగన్ గారూ అంటూ మాజీ మంత్రి, తెదేపా నేత గంటా శ్రీనివాసరావు ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. మా ఓటర్లు వేరే ఉన్నారు అంటే ఏంటో అనుకున్నాము..ఎన్నికల సంఘం 27లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని చెప్పింది వీరేనా అంటూ వ్యంగాస్త్రాలు సంధించారు. ఈ ధైర్యంతోనే 175కి 175 సీట్లు గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారా? అని ప్రశ్నించారు.

'రాష్ట్రంలో జీరో హౌస్ నెంబర్‌తో 2,51,767 ఓట్లు, ఒకే డోర్ నెంబరుతో 10 ఓట్లకు పైగా ఉన్న ఇళ్లు 1,57,939. ఒకే డోర్ నెంబర్‌తో 24,61,676 ఓట్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం గుర్తించింది. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అధికారులపై అజమాయిషీ చేస్తూ.. సాంకేతికంగా ఎక్కడా దొరక్కుండా వాలంటీర్ల సాయంతో అతిపెద్ద మోసానికి తెరలేపారు. రాష్ట్రంలో ఎప్పుడూ ఏదో ఒక అలజడి సృష్టించి ప్రజలందరూ ఆ గొడవలో ఉంటే మీరు మాత్రం దొంగ ఓట్లు సృష్టించడంలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గాల వారీగా దొంగ ఓటర్ల లెక్కలు బయటపడాలి. దొంగ ఓటర్లతో పాటు ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి కూడా శిక్షలు పడాలి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం నిలబడుతుంది. రాష్ట్రంలో వైకాపాకు చెల్లుచీటి పడిపోయింది. ఈరోజు నుంచి కౌంట్ డౌన్ మొదలైంది" అంటూ గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

## బీజేపీ ఉపవాస దీక్షలో ట్విస్ట్..

### రాత్రంత కిషన్‌రెడ్డి దీక్ష అక్కడే!

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. బుధవారం ధర్నా చౌక్ వద్ద బీజేపీ 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టింది. కిషన్‌రెడ్డి నేతృత్వంలో.. కేసీఆర్ సర్కార్‌పై విమర్శలపరంపరతో సాయంత్రం దాకా గడిచింది. అయితే సాయంత్రం ఆరు దాటగానే.. దీక్షా సమయం ముగిసిందని పోలీసులు శిబిరం వద్దకు చేరుకున్నారు. ఖాళీ చేసి వెళ్లిపోవాలని బీజేపీ నేతలకు సూచించారు.అయితే ఇది 24 గంటల దీక్ష అని.. తెల్లవారు దాకా దీక్ష చేసి తీరతానని కిషన్‌రెడ్డి భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు ఆయనతో చాలాసేపు సంప్రదింపులు జరిపారు. ఈలోగా దీక్షా శిబిరాన్ని చుట్టుముట్టిన పోలీసులు.. అక్కడున్నవాళ్లను బయటకు పంపించే యత్నం చేశారు. కిషన్‌రెడ్డి మాత్రం లిఫ్ట్ చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

ఆ సమయంలో బీజేపీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అయినా దీక్షా శిబిరాన్ని ఖాళీ చేయడానికి కిషన్‌రెడ్డి ఒప్పుకోలేదు. దీంతో రూల్స్ ప్రకారం గడువు ముగిసినా దీక్ష చేస్తు?న్నారనే కారణంతో పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారు.

## ఆ హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా..?

వికలాంగులకు తెలంగాణలో నెలకు రూ. 4 వేల పెన్షన్ ఇస్తుంటే కర్నాటకలో రూ. 400, గుజరాత్‌లో రూ. 1250, రాజస్థాన్‌లో రూ. 750, చత్తీస్‌గఢ్‌లో రూ. 500, ఉత్తర ప్రదేశ్‌లో రూ. వెయ్యి, మహారాష్ట్రలో రూ. 300, మధ్య ప్రదేశ్‌లో రూ. 300, ఒడిశాలో రూ. 200 మాత్రమే ఇస్తున్నారని, తెలంగాణలో ఇస్తున్న దానికి రాష్ట్రం కూడా దరిదాపుల్లో లేదని అన్నారు. తమకు అధికారం ఇస్తే పెన్షన్ మొత్తాన్ని మరింత పెంచుతామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, ఇది కన్నతల్లికి అన్నం పెట్టరు కానీ చిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తామన్నట్లుగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని కవిత కోరారు.

## ఈనెల 16, 17వ తేదీల్లో సీడబ్ల్యూసీ సమావేశాలు

హైదరాబాద్,సెప్టెంబర్13: హైదరాబాద్‌లో జరగనున్న సీడబ్ల్యూసీ సమావేశాల షెడ్యూల్‌ను ఏఐసీసీ విడుదల చేసింది. ఈ నెల 16న మధ్యాహ్నం 1:00 గంటలకు టీపీసీసీ ఇచ్చే లంచ్‌కు సీడబ్ల్యూసీ సభ్యులు హాజరుకానున్నారు. అదేరోజు మధ్యాహ్నం 2:00 గంటలకు హెూటల్ తాజ్‌కృష్ణలో సీడబ్ల్యూసీ సమావేశం ప్రారంభం కానుంది. 17న ఉదయం 10:30 గంటలకు ఎక్స్‌టెండెడ్ సీడబ్ల్యూసీ సమావేశం జరగనుంది. సాయంత్రం 5:00 గంటలకు టీపీసీసీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే విజయభేరీ బహిరంగ సభలో సీడబ్ల్యూసీ, అన్ని రాష్ట్రాల పీసీసీ, సీఎల్పీ నేతలు పాల్గొంటారు. 18న ఎంపీలు మినహా మిగతా నాయకులంతా 119 నియోజకవర్గాల్లో పర్యటించనున్నట్లు తెలిపింది. ఈ నెల 16న మధ్యాహ్నం 1:00 గంటలకు.. టీపీసీసీ ఇచ్చే లంచ్‌కు హాజరుకానున్న సీడబ్ల్యూసీ సభ్యులు 16న మధ్యాహ్నం 2:00 గంటలకు హెూటల్ తాజ్‌కృష్ణలో సీడబ్ల్యూసీ సమావేశం ప్రారంభం 17న ఉదయం 10:30 గంటలకు ఎక్స్‌టెండెడ్ సీడబ్ల్యూసీ సమావేశం 17న సాయంత్రం 5:00 గంటలకు టీపీసీసీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నిర్వహించే సభకు హాజరుకానున్నరు. సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహణపై ఇటీవలే పీసీసీ నేతలకు కేసీ వేణుగోపాల్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశాలతో దేశంలో 2024 లో జరగనున్న ఎన్నికలకు ఇక్కడనే కార్యాచరణ సిద్ధమవుతుందని అన్నారు. ఈ నెల 16, 17న తాజ్‌కృష్ణలో జరగనున్న సీడబ్ల్యూసీ సమావేశాలకు.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ,అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు హాజరుకానున్నట్లు.. ఇందుకోసం పటిష్ఠ భద్రత కల్పించాలని డీజీపీని కోరినట్లు రేవంత్ రెడ్డి వివరించారు. వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు చిక్కు.. సీట్ల విషయంలో తేలని లెక్క ఇటీవలే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరించిన విషయం తెలిసిందే. మొత్తంగా 84 మందితో విడుదల చేసిన జాబితాలో 39మందిని సీడబ్ల్యూసీ జనరల్ సభ్యులు గా ప్రకటించిన అధిష్ఠానం.. 18 మందిని సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితులుగా, 14 మందిని ఇంఛార్జ్‌లుగా, తొమ్మిది మందిని ప్రత్యేక ఆహ్వానితులు, నలుగురిని ఎక్స్‌అఫిషియో సభ్యులుగా పేర్కొంది. పార్టీలో అసమ్మతి వర్గంగా పేరొందిన జీ23 నాయకులైన శశిథరూర్, ఆనంద్ శర్మ, ముకుల్ వాస్నిక్ వంటి నేతలకు ఈ కమిటీలో చోటు కల్పించారు. సచిన్ పైలట్‌తో పాటు దీపా దాస్ మున్షి, సయ్యద్ నసీర్ హుస్సేన్‌లను కొత్తగా సీడబ్ల్యూసీలోకి తీసుకున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి సీడబ్ల్యూసీ జనరల్ సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుంచి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఒక్కరికే ఛాన్స్ లభించింది. శాశ్వత ఆహ్వానితులుగా టి.సుబ్బరామిరెడ్డి, కె.రాజు, దామోదర రాజనర్సింహకు అవకాశం దక్కింది. అలాగే, ప్రత్యేక ఆహ్వానితులుగా పల్లంరాజు, వంశీచంద్ రెడ్డిలను ఎంపిక చేసింది. గతసంవత్సరం అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు

# ట్రాన్స్‌పోర్టు వాహనాలి నడపాలా అనే దానిపై

## సుప్రీంకోర్టులో వాదనలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 13 లైట్ మోటార్ వెహికల్స్ కోసం డ్రైవింగ్ లైసెన్సు తీసుకున్నవారు.. సుమారు 7500 కేజీల బరువున్న ట్రాన్స్‌పోర్టు వాహనాల్ని నడపాలా వద్దా అన్న అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఓ విధాన నిర్ణయాన్ని తీసుకోవాలని సూచన చేసింది. డ్రైవింగ్ లైసెన్సులకు సంబంధించిన అంశం.. లక్షలాది మంది ప్రజలపై ప్రభావం చూపిస్తుందని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేపథ్యంలోని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. ఎల్ఎంవీ లైసెన్సు ఉన్నవాళ్లు.. ఎటువంటి వాహనాల్ని నడపాలన్న దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రెండు నెలల్లోగా దీనిపై నిర్ణయం తీసుకుని కోర్టుకు విన్నవించాలని సీజే తెలిపారు. రోడ్డు భద్రత, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు భద్రతకు సంబంధించిన విషయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలిపింది. ఎల్ఎంవీ లైసెన్సు ఉన్నవాళ్లు.. ట్రాన్స్‌పోర్టు వాహనం నడపవచ్చా అన్న విషయంపై అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సూచనల్ని సుప్రీంకోర్టు తీసుకున్నది. ఈ అంశంపై సుప్రీంలో మొత్తం 76 పిటీషన్లు నమోదు అయ్యాయి. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ హృషికేశ్ రాయ్, పీఎస్ నర్సింహా, పంకజ్ మిటల్, మనోజ్ మిశ్రా ఉన్నారు.

## ఆర్‌టిసిలో నగదు రహిత చెల్లింపులు

హైదరాబాద్,సెప్టెంబర్ 13 ఆర్టీసీలోని అన్ని రకాల బస్సుల్లో త్వరలో నగదు రహిత చెల్లింపుతో ప్రయాణం చేసే వెసులుబాటు రానుంది. పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ సహా ఆపై స్థాయి బస్సులన్నింటిలోనూ ఐ-టిమ్స్ పరికరాలను అందుబాటులోకి తేనున్నారు. దీంతో డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు గూగుల్ పే, ఫోన్ పే వంటి వాటితో ప్రయాణికులు తమ టికెట్ ధరను చెల్లించి, బస్సుల్లో ప్రయాణించొచ్చు. ఈ మేరకు బండ్లగూడ బస్‌డిపోను ఆర్టీసీ అధికారులు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. డిపోలోని ఆర్డినరీ, మెట్రో సహా మొత్తం 145 బస్సుల్లో ఐ-టిమ్స్‌ను వాడేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బండ్లగూడ డిపోలో అమలు చేసిన అనంతరం కంటోన్మెంట్ డిపోలో అమలు చేయనున్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,300 బస్సుల్లో దశల వారీగా ప్రవేశపెట్టేలా కార్యాచరణ రూపొందించారు.

## తెలంగాణలో ఎక్కడా లేని అభివృద్ధి

### – తలసాని శ్రీనివాస్‌యాదవ్

సిద్దిపేట,సెప్టెంబర్ 13 దేశం అబ్బుర పడే విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కొండ పోచమ్మ రిజర్వాయర్‌లో ఉచిత చేప, రొయ్య పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకునే గొప్ప మనసున్న నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యరంగం నిర్లక్ష్యం చేయబడింది. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసి నేడు ఒక్క అవకాశం ఇవ్వమనడం వారి దివాళాకోరు తనానికి నిదర్శనం అన్నారు. తెలంగాణలో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే కండ్లు ఉండి కూడా చూడలేకపోతున్న కబోదులు అని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా మారిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, మిషన్ కాకతీయ వంటి పథకాలతో సాగులో అద్భుతమైన ప్రగతిని సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మత్స్య ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ మల్లయ్య పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

కుమ్రంభీం ఆసిఫాబాద్,సెప్టెంబర్ 13 ఓ హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. సిర్పూర్(యూ) మండలానికి చెందిన కుద్మెట జల్పథ్ రావు(53) 1990లో పోలీసు డిపార్ట్‌మెంట్‌లో చేరారు. కానిస్టేబుల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, హెడ్ కానిస్టేబుల్ దాకా ఎదిగారు. అయితే మంగళవారం రాత్రి తనకు ఛాతీలో నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులు తెలిపాడు. దీంతో అతన్ని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటు వల్లే కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ మృతిపట్ల ఎస్పీ కే సురేశ్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు సురేశ్, రాణా ప్రతాప్ సంతాపం ప్రకటించారు. రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు. రావు తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించేవారని స్పష్టం చేశారు.

## హైదరాబాద్ నగరంలో పెరిగిన ఉష్ణోగ్రతలు



హైదరాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. బుధవారం ఉదయం నుంచి ఎండలు దంచికొడుతున్నాయి. ఖైరతాబాద్‌లో అత్యధికంగా 32.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మరో మూడు రోజుల పాటు 30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక బంగాళాఖాతం మధ్య భాగంతో

పాటు ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనంగా ఏర్పడింది. దీంతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. సెప్టెంబర్ 16, 17 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మాన్‌సూన్‌లో అల్పపీడనం ఏర్పడటం సాధారణం. దీంతో దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# సిఎం కెసిఆర్ కృషితోనే ఆలయాల అభివృద్ధి : తన్నీరు హరీశ్‌రావు

### వందల కోట్లతో కొండగట్టు, యాదాద్రి ఆలయాలకు కేటాయింపు



సిద్దిపేట,సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ పార్టీ అధినతే కేసీఆర్ నిఖార్సయిన హిందువు.. ఆయనకున్న దైవభక్తి మూలంగా రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయాన్ని మంత్రి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.40 లక్షల నిధులతో ఆలయ పునరుద్ధరణ పనులకు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ నిఖార్సయిన హిందువు కాబట్టే రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రూ.1200 కోట్లతో యాదాద్రి టెంపుల్‌ను అభివృద్ధి చేశారు. రూ. 600 కోట్లతో కొండగట్టు అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో గత 9 సంవత్సరాల నుంచి గుంట కూడా ఎండకుండా పంటలు పండుతున్నాయని చెప్పారు. ఒకనాడు తిండి గింజలకు తిప్పలు పడ్డ మనం.. ఇవాళ రెండు పంటలు పండిస్తూ దేశానికే అన్నం పెట్టె అన్నపూర్ణగా ఎదిగాం. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక గౌరవెల్లి ప్రాజెక్ట్ కట్టి నీళ్లు తెచ్చింది కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. అర్చకులకు జీతాలు, ఆలయాల అభివృద్ధి కొరకు చర్యలు తీసుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే అని స్పష్టం చేశారు. 10 000 దేవాలయాల్లో దూపాదీప నైవేద్యం కొరకు రూ.6000 వేలను రూ.10, 000కు పెంచి ఇస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. పొట్లపల్లి గ్రామంలో 140 దేవాలయాలు ఉన్నాయని, అలాంటి గ్రామంలో రూ.40 లక్షలతో రామాలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శివాలయ గాలి గోపురం నిర్మాణానికి రూ.50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## కిమ్స్ దవాఖానాలో అరుదైన చికిత్స





హైదరాబాద్, సెప్టెంబర్ 13 పుట్టుకతోనే విపరీతమైన గూనితోపాటు వెన్నెముకపై అసాధారణమైన పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న ఛత్తీస్‌గఢ్ బాలిక (9)కు సికింద్రాబాద్ కిమ్స్ దవాఖాన వైద్యులు అరుదైన శస్త్రచికిత్సతో ఉపశమనం కల్పించారు. వైద్య పరిభాషలో 'కోజెనిటల్ డోర్సల్ కైఫోసిస్'గా పిలిచే ఈ సమస్యను సుదీర్ఘ శస్త్రచికిత్సతో విజయవంతంగా పరిష్కరించారు. వెన్నెముకలోని ఎముకలు అసంపూర్తిగా ఏర్పడటంతో ఈ సమస్య తలెత్తినట్టు వైద్య పరీక్షల్లో తేలిందని, ఎంతో సంక్లిష్టమైన ఈ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఆ బాలికకు పక్షవాతం వచ్చే ముప్పు ఉన్నదని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్డియాలజిస్టులు, పల్మనాలజిస్ట్‌ల అభిప్రాయాలను తీసుకుని దాదాపు 6 గంటలపాటు శస్త్రచికిత్స చేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ శస్త్రచికిత్సలో భాగంగా ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్‌తోపాటు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా రోగి త్వరగా కోలుకోగలిగేలే చేసినట్టు తెలిపారు.

## 19వ తేదీ వరకు విచారణను ఏపీ హైకోర్టు వాయిదా




అమరావతి, సెప్టెంబర్ 13 :స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఈ నెల 19వ తేదీ వరకు విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు సీఐడీకి సమయం ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. సీఐడీ వేసిన కస్టడీ పిటిషన్‌పై సోమవారం ( ఈ నెల 18వ తేదీ ) దాకా విచారణ చేపట్టవద్దని ఏసీబీ కోర్టును ఏపీ హైకోర్టు ఆదేశించింది. చంద్రబాబును ఐదు రోజుల కస్టడీకి కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సీఐడీ కస్టడీకి చంద్రబాబును పంపవద్దని ఆయన తరపు లాయర్లు హైకోర్టును విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించి న్యాయస్థానం సోమవారం కస్టడీకి ఇవ్వద్దని ఆదేశించింది. అలాగే అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను కూడా ఈ నెల 19వ తేదీకి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

## చంద్రబాబు అరెస్టు కరెక్టే : కెపాల్



అమరావతి, సెప్టెంబర్ 13 ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు కచ్చితంగా అవినీతికి పాల్పడ్డారని, ఆయన అరెస్ట్ సరైనదే అని అన్నారు. 'టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ సరైనదే. ఆయన వందకు వందశాతం అవినీతికి పాల్పడ్డాడు. సీబీఎన్‌ని మహాత్మాగాంధీ, అంబేద్కర్‌తో పోల్చడం దారుణం. బాబు అరెస్ట్ అయినా ప్రజలతోపాటు టీడీపీ కార్యకర్తల్లో ఎలాంటి స్పందనా లేదు. ఇక లోకేశ్ యువగళం పాదయాత్రలో అందరూ పెయిడ్ ఆర్టిస్టులే' అని కేఏపాల్ విమర్శించారు. మరోవైపు తనను జ్యుడీషియల్ కస్టడీ (జైలు)లో కాకుండా గృహ నిర్బంధం (హౌస్ రిమాండ్)లో ఉంచాలన్న ఆయన విజ్ఞప్తిని విజయవాడ ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ ఉద్యమం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. నైపుణ్యాభివృద్ధి పథకం కుంభకోణంలో ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. రాజమండ్రి జైలులో ఆయనకు ప్రత్యేక భద్రత కల్పించామన్న సీఐడీ వాదనతో కోర్టు ఏకీభవించింది. దీంతో ఆయన తన కస్టడీని జైలులోనే కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీమా కోరెగావ్ హింస కేసులో నిందితునిగా ఉన్న మానవ హక్కుల సంఘం కార్యకర్త గౌతమ్ నవలఖాకు సుప్రీంకోర్టు 'హౌజ్ అరెస్ట్'కు వీలు కల్పించిందని, చంద్రబాబుకు కూడా అటువంటి అవకాశం ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు.

# ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు



నిర్మల్, సెప్టెంబర్ 13 శాస్త్రినగర్ క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ మండలం కేంద్రం, రాంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కలిసికట్టుగా పార్టీ కోసం కృషి చేసి నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## క్వారీ బ్లాస్టింగ్ చేస్తుండగా కార్మికుడి మృతి

మహబూబాబాద్,సెప్టెంబర్ 13 మహబూబాబాద్ జిల్లా గూడురు మండలం తీగలవేని గ్రామసమీపంలోని మెడివెస్ట్ క్వారీలో బాంబు బ్లాస్టింగ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ ఓ యువకుడు దుర్మరణం చెందాడు. మరొకరు గాయపడ్డారు. మృతుడిని కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామవాసి అమీర్ పాషాగా గుర్తించారు. మృతుడు మిడ్‌వెస్ట్ క్వారీలో జాకీ లేబర్‌గా పనిచేస్తున్నాడు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## కుట్రలు ఎన్ని పన్నినా కేంద్రం ఆటలు సాగవు

### జమిలి పేరుతో మోసం చేయాలని కేంద్రం కుట్ర : గుత్తా సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ,సెప్టెంబర్ 13 : మినీ జమిలి పేరిట కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండిపడ్డారు. నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం 5 రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించాలి. కానీ కేంద్రం ఏదో కుట్ర చేస్తుంది. జమిలి ఎన్నికల పేరిట గందరగోళం సృష్టించింది కేంద్రం. కాంగ్రెస్ ఆరోపణలు చూస్తుంటే నవ్వొస్తుందని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో ద్రోహులు ఉన్నారని అంటున్న కాంగ్రెస్ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కాంగ్రెస్‌లో ఇవాళ తెలంగాణ ద్రోహులు, తెలంగాణ వ్యతిరేకులు చేరారు. షర్మిల కూడా కాంగ్రెస్‌లో చేరుతుంది. తెలంగాణ ద్రోహుల పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. కుట్రలు చేసి ఎలాగైనా మళ్ళీ అధికారంలోకి రావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. న్యూసెన్స్ చేస్తూ కేంద్రం గట్టెక్కాలనే దురాలోచనలో కేంద్రం ఉందని మండిపడ్డారు. సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని మండలి చైర్మన్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ప్రజలు భారీగా పాల్గొనాలని సూచించారు. కేంద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేలా కుట్రలు చేస్తుందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కేటీఆర్ సమర్థుడు. గొప్పగా చదువుకున్న వ్యక్తి.. ఈ సారి హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. హైదరాబాద్ విశ్వ నగరంగా మారింది కేటీఆర్ వల్లనే. అనవసర ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీకి తగదు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలవి పగటి కలలే. బీఆర్ఎస్ వల్లనే సుస్థిరమైన పాలన ఉంటుందని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## బెదిరింపులపై ఎస్‌పికి ఫిర్యాదు

నల్గగొండ,సెప్టెంబర్ 13 (ఆర్ఎన్ఎ):ఉమ్మడి నల్గగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య బాధితులంతా మరోసారి మూకుమ్మడిగా పోలీసులను ఆశ్రయించారు. వట్టె జానయ్య అరాచకాలు, ఆక్రమణాలను బయటపెట్టిన నేపథ్యంలో ఆయన అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారని.. వారితో తమకు ప్రాణభయం ఉన్నదని సూర్యాపేట జిల్లా ఎస్పీ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. వట్టె జానయ్య అరాచకాలు, అక్రమాలను కొద్దిరోజులుగా బాధితులు ఒక్కొక్కరుగా బయటపెడుతున్నారు. బాధితులు ఒక్కొక్కరుగా సూర్యాపేట జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యపై 2009 నుంచి ఇప్పటివరకు పలు పోలీస్ స్టేషన్లలో 18 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వంద వరకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఉండేందుకు ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులు పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఇందుకు నిరాకరించిన న్యాయస్థానం.. జానయ్య పిటిషన్లను కొట్టేసింది. దీంతో వట్టె జానయ్యపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేసుకోవాలని ఆయన, ఆయన అనుచరులు బెదిరింపులకు దిగారు. దీంతో జానయ్య, ఆయన అనుచరులు నుంచి ప్రాణహాని ఉందని బాధితులంతా మూకుమ్మడిగా సూర్యాపేట ఎస్పీని ఆశ్రయించారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన**

కర్నూలు సెప్టెంబర్ 13 తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను అదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్–2024 పై ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో జిల్లా కలెక్టర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా స్వచ్ఛమైన ఓటర్ల జాబితా ను రూపొందించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను కలెక్టర్ అదేశించారు. సెప్టెంబర్ 15 నాటికి పెండింగ్ లో ఉన్న ఫార్మ్ ను తగిన ధృవ పత్రాలతో డిస్పోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జంక్ క్యారెక్టర్స్, ఒకే ఇంట్లో పది మంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లకు సంబంధించి డిస్పోజ్ చేసి ఈఆర్ఓ నెట్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎఈఆర్ఓ లను అదేశించారు. ఎవరైనా తగిన డాక్యుమెంటేషన్ లేకుండా డిస్పోస్ చేస్తే సంబంధిత ఎఈఆర్ఓ ల మీద చర్యలు తప్పవన్నారు. ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, మల్టిపుల్ ఎంట్రీలు, డెత్ కేసులు, జంక్ క్యారెక్టర్స్ కు సంబంధించి కచ్చితంగా ఎలక్షన్ కమీషన్ ఆదేశాలను పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన తర్వాత వారితో మినిట్స్ లో కూడా సంతకం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కువ ఓటర్లు, తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలు, అత్యధిక మహిళ ఓటర్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు సందర్శించాలని ఎఈఆర్ఓ లను కలెక్టర్ అదేశించారు. 100 శాతం పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన తర్వాతే పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ చేయాలన్నారు.. ముఖ్యంగా ఒకే కుటుంబంలోని కుటుంబ సభ్యులను ఒక్కటే పోలింగ్ స్టేషన్ లో ఉండేలా చూసుకోవా లన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంట్, త్రాగు నీరు, ర్యాంప్, ఓటర్లకు ఎండ



తగలకుండా టెంట్ ఉండాలని, టాయ్లెట్ విత్ రన్నింగ్ వాటర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు.. ర్యాంప్ లేని వాటిని గుర్తించి నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..

సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ మధుసూధన్ రావు, ఎఈఆర్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

**–జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన.**

కర్నూల సెప్టెంబరు,13 :ఓటర్ల ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నాం అని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల కు తెలియజేశారు.

బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు స్పెషల్ సమ్మరీ రివిజన్–2024 పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన సమావేశం నిర్వహించారు.వివిధ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఓటర్ల పరిశీలన సమయంలో వెరిఫికేషన్ సక్రమముగా చేసేలా చూడాలని, కొంతమంది బిఎల్ఓ లు ఓటర్ల ఇంటింటి సర్వేలో ఇండ్ల వద్దకు రావడంలేదని, కొన్ని ప్రాంతాల్లో వలస వెళ్లిన కుటుంబాల ఓట్లను కూడా పరిశీలించాలని, ప్రతి ఓటరు ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కూడా కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఓటు హక్కు అవగాహనపై జన సమూహం గల ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఓటర్ల ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహిస్తున్నామని, సక్రమముగా నిర్వహించని వారి వివరాలను ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇంటింటి సర్వేలో పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, ఓటు నమోదు పై క్షేత్రస్థాయిలో ఇప్పటికే ప్రచారం చేపట్టామని అవసరమైతే ఇంకా ఎక్కువగా ప్రచారం చేపిస్తామని, ప్రతి ఓటరు రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించకుండా పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.లి సమావేశంలో డిఆర్ఓ కె మధుసూదన రావు, వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ జనరల్ సెక్రెటరీ పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు ఎల్వి ప్రసాద్, సత్రం రామకృష్ణ,బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రిమాండ్ ను ఖండించిన .. ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి



గుంటూరు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యం లో కోర్టు విధించిన రిమాండ్ ను ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ గారు ఖండించారు. రాష్ట్రం లో జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న వికృత చేష్టలకు అడ్డే లేకుండా పోయిందని ఎన్ఎస్జీ కమాండ్ సెక్యూరిటీ ఉన్న 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి ఈ రాష్ట్ర అభివృద్ధి ని శిఖరాగ్ర స్థాయికి చేర్చిన చంద్రబాబు నే అక్రమం గా అరెస్టు చేసి న జగన్ రెడ్డి ఈ రాష్ట్రం లో సాధారణ పౌరుల సంగతి ఏంటని ప్రశ్నించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం విలువలు రోజు రోజుకీ క్షీణించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ రాజకీయ ప్రేరేపితం అని దానిలో చంద్ర బాబు పాత్ర లేనే లేదని కానీ కావాలనే నువ్ జైలుకి వెళ్లవు అందరూ నీలాగే వెళ్ళాలి అనే దుర్బుద్ధి తో మచ్చ లేని మా చంద్రుడు చంద్రబాబు పై కక్ష గట్టి రాజకీయ రాక్షసానందం పొందుతున్నవని దీనిపై ప్రజల ఆగ్రహ జ్వాల ల్లో నీ రాజకీయ జీవితం దహనం అవుతుందని తీవ్రంగా మండిపడ్డారు.

2021లో నమోదైన ఈ కేసులో హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి తీర్పు కూడా రిజర్వ్ అయ్యిందని. ఈకేసు ఎప్పుడో ముగిసిందని నిందితులందరికీ బెయిల్ వచ్చిందని ఎన్నికలు వస్తున్నాయని, చంద్రబాబును ఇరికించాలనే తిరిగి కేసు ఓపెన్ చేశారు అని అన్నారు. చంద్రబాబుపై చేసినవి ఆధారాల్లేని ఆరోపణలు అని మరో రెండు రోజుల్లో చంద్రబాబు బయటకు వస్తారని ప్రజాపోరాటం లో మళ్లీ నీ ప్రభుత్వానికి చెమటలు పట్టిస్తారని వైసీపీ ప్రభుత్వానికి చురకలు అంటించారు.ఈ సందర్భంగా నరహరి గారు మీడియా కు నివేదిక అందించారు.

# చంద్రబాబు నాయుడు ని విడదల చేసేంతవరకు ఈ పోరాటాలు ఆగవు

ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.



డోన్–ారా చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్ట్ చేసి రిమాండ్ పంపడంపై పట్టణంలోని కీ,,శే నందమూరి తారక రామారావు విగ్రహము దగ్గర బాబుతో నేను "నిరాహారదీక్ష కార్యక్రమం" డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నిరాహారదీక్ష దీక్ష లో కూర్చున్న నాయకులకు సంఘీభావం తెలిపారు.నిరాహారదీక్ష లో యూనిట్ ఇంచార్జ్ శ్రీరాములు, యూనిట్ ఇంచార్జ్ వలసల సుధాకర్, యూనిట్ ఇంచార్జ్ కమలాపురం రామేష్, జిల్లా రైతు సోషల్ మీడియా మెంబర్ రాజశేఖర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ బాలు, మాజీ సర్పంచ్ మద్దిలేటి,డోన్ మండలం మైనారిటీ కమిటి నాయకులు రషీద్,దేవరబండ శ్రీనివాసులు, మాజీ ఎంపిటీసి నారాయణ,బీసీ కమిటీ నాయకులు దేవరబండ మధు గౌడ్, దేవరబండ లక్ష్మణ్ గౌడ్, సత్యం రాజు, తెలుగుయువత కమిటీ నాయకులు మిద్దెపల్లె సుధాకర్, ఎల్లయ్య, ధర్మవరం నాగేశ్వరరావు, ధర్మవరం మధుశేఖర్, ధర్మవరం కుమార్, బిళ్ళ శీను, సంజీవరాయుడు , కేశవులు, రాజు, జగదూర్తి గంగాధర్ రెడ్డి,శ్రీరాములు, గోసానిపల్లె వెంకట నారాయణ, గోసానిపల్లె శ్యామ్ సుందర్ రెడ్డి,వేంకటేశ్వర్లు, ఆవులదొడ్డి మదనమోహన్, ఆవులదొడ్డి మద్దిలేటి, దొరపల్లె లోకేష్ యాదవ్, బాలరంగన్న , చింతలయ్య, తదితరులు ఈ దీక్షలోపాల్గొన్నారు.ఈకార్యక్రమంలో సంఘీభావం తెలిపిన వారు నంద్యాల సీనియర్ టిడిపి నాయకులు టి.ఈ.వెంకట నారాయణ గౌడ్,క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు. కొచ్చెరువు నాగన్న, ఉంగరానిగుండ్ల మద్దయ్య తదితరులు సంఘీభావం తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**–విద్యుత్తు శాఖ వారి పత్రికా ప్రకటన**

గూడూరు(అంకురం ప్రతినిధి ):కే. నాగలాపురం సబ్ స్టేషన్ నుండి చిల్లబండ సబ్ స్టేషన్ కి కొత్త లైన్ పని జరుగుతున్న కారణంగా బూడిదపాడు , కే. నాగలాపురం, పెంచికలపాడు, గుడిపాడు మరియు ఆర్. ఖానాపురం గ్రామాలలో రేపు 14.09..2023 సాయంత్రం 2గంటల నుండి సాయంత్రం 6వరకు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. పై విషయాన్ని గ్రహించి రైతులు ,వ్యాపారస్తులు,పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా గూడూరు ఏఈ కోరారు . ఉదయం 5నుండి మధ్యాహ్నం 2వరకు రైతులకు సరఫరా ఉంటుందని తెలిపారు.ఆలాగే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు



కోయిలకుంట్ల, )నంద్యాల జిల్లా కోయిల కుంట్ల తెలుగు దేశం నాయకుడు గడ్డం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా బనగానపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి మద్దతును చంద్రబాబు నాయుడు కి తెలియపరుస్తూ అరాచక సీఎం జగన్మోహన్ రెడ్డినీ ఈ రాష్ట్రం నుండి సాగనంపేందుకు మీ వంతు సహాయం చేయవలసిందిగా పత్రికా ముఖంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి కోరారు.

# బ్లూడార్ట్ కీలక నిర్ణయం..

## భారత్ డార్ట్' పేరుతో ఆ సేవలు

దిల్లీ: దేశం పేరు ఇక ఇండియాకు బదులు భారత్ అని మారుస్తారంటూ చర్చ జరుగుతున్న వేళ ప్రముఖ లాజిస్టిక్ కంపెనీ బ్లూడార్ట్ (%దీశ్రీబవ ఙుతీ%) కీలక ప్రకటన చేసింది.భారత్‌లో ప్రీమియం సేవల్లో ఒకటైన డార్ట్ ప్లస్ సేవలను ఇకపై భారత్ డార్ట్‌గా వ్యవహరించనుంది. బ్లూడార్ట్ ప్రయాణంలో ఇదొక మైలురాయని, తమ వ్యూహాత్మక మార్పునకు నిదర్శనమని బ్లూడార్ట్ తన కంపెనీ ఫైలింగ్‌లో పేర్కొంది. భారత్ అవసరాలను తీర్చడంలో తమ నిబద్ధతను ఇది తెలియజేస్తోందని తెలిపింది.

భారత్‌ను ప్రపంచానికి అనుసంధానం చేసే తమ ఈ ప్రయాణంలో భాగస్వామ్యపక్షాలన్నీ పాలుపంచుకోవాలని బ్లూడార్ట్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది.ఇండియా, భారత్ అనే పేర్లపై చర్చ జరుగుతున్న వేళ బ్లూడార్ట్ తమ సేవలకు పేరు మార్చడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల జీ20 నేతలకు రాష్ట్రపతి పంపిన ఆహ్వాన ప్రతుల్లో 'భారత్' అని పేర్కొనడం దేశవ్యాప్త చర్చకు దారితీసింది. జీ20 శిఖరాగ్ర సదస్సులోనూ మోదీ తన నేమ్ ప్లేట్‌ను భారత్‌గా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 18న పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి ప్రభుత్వం పిలుపునిచ్చింది. ఈ సమావేశాల్లో పేరు మార్పునకు సంబంధించి ఏదైనా నిర్ణయం వెలువడే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వినవస్తున్నాయి.

# అపర భగీరధుడు బుగ్గన

**–వైయస్సార్సీపీ నాయకులు.**



డోన్ (డోన్ నియోజకవర్గానికి శ్రీశైలం బ్యాక్ వాటర్ గోరుగల్లు రిజర్వాయర్ నుండి డోన్ కు పైప్ లైన్ ద్వారా మూడు మండలాలకు దాదాపు 300 కోట్ల వ్యయంతో అపర భగీరథుడు ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చే దాదాపు తాగునీరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కొళాయి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. బుధవారం గోరుకల్లు రిజర్వాయర్ను సందర్శించి, వారు మాట్లాడుతూ, కార్పొరేటర్ హాస్పిటల్కు దీటుగా డోన్ సమీపంలో 100 పడకల హాస్పిటల్, బీసీ రెసిడెన్షియల్ హాస్టల్, నగరవనం, అబ్బి రెడ్డి పల్లె చెరువు బోర్తింగ్, విశాలమైన రోడ్లు, చెప్పడానికి ఒకటా రెండా పార్కులు మరెన్నో, అభివృద్ధి పనులు జరుగుతున్న తరుణంలో ఉట్టి కట్టుకొని ఊరేగే మంత్రులను ఎందరినో చూసామనీ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే మంత్రిని బుగ్గన నే చూసామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. పెళ్లికి రాలేదని వంకలు పెడుతూ,సరిగ్గా నియోజకవర్గంలో లేరని అనడం ఎంతవరకు సమన్నిసం అని తెలియజేశారు. రాజు పాలించేవాడు అయితే ప్రజలకు డొంక ఉండదు, వడ్డించే వాడు మనవాడు అయితే చివరి బంతిలో కూర్చున్న భోజనం అందుతుంది అన్న సామెత డోన్ టిడిపి నాయకులు గమనించాలని అన్నారు.ఊర్లు ఊర్లు ఊరేగి విగ్రహాలు పెట్టించుకునే మంత్రి కాదు మా మంత్రిగారు ప్రజల మంత్రి అని తెలియజేశారు.ఈ కార్యక్రమములో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు,మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్,ఎంపీపీ రాజాకశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఆఫీస్ ఇంచార్జ్ ఉమామహేశ్వర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ వైస్సార్ రఫీ,వైసీపీ నాయకులు అశోక్,భాస్కర్, షాషావలి,రంగస్వామి,దుబాయ్ శ్రీను, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, ఇన్చార్జీలు, కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, భారీగా పాల్గొన్నారు.


## నిజాంపేటలో కుప్పకూలిన రెండంతస్తులు.. ఉలిక్కిపడిన స్థానికులు

హైదరాబాద్: నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో రెండు అంతస్తులు ఒక్కసారిగా కుప్ప కూలాయి. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఆర్ఐ కాలనీలో ఈ ఘటన జరిగింది.ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ తెలిపింది. ఒకటో స్లాబ్ క్యూరింగ్ సరిగా చేయకపోవడం, వెంటనే రెండో స్లాబ్ వేయడం, రెండో స్లాబ్ కూడా బరువు తాళలేక కుప్పకూలిందని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు.

# సంపాదకీయం

## భారత్‌ను చూసి నేర్చుకోవాలంటున్న పాకిస్తానీలు

ఇటీవల ముగిసిన జీ20 సదస్సుతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచింది. ముఖ్యంగా భారత్ ఈ సదస్సును నిర్వహించిన తీరు ప్రపంచ నేతలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సదస్సుతో మన దాయాది పాకిస్తాన్‌లో ఆత్మపరిశీలన మొదలైనట్టుంది. ఎప్పుడు కశ్మీర్ గురించి మాట్లాడే ఆ దేశ ప్రజలు ఇప్పుడు భారత్ సాధించిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటున్నారు. అయితే, జీ20 సదస్సుకు పాక్ మీడియా ప్రాధాన్యం ఇవ్వలేదు. జీ20కి సంబంధించిన వార్తలు పాకిస్తాన్‌లోని ప్రధాన పత్రికల మొదటి పేజీల్లో కనిపించలేదు. కానీ, భారత్ పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ మాత్రం హెడ్‌లైన్లలో నిలిచింది. కొన్ని పత్రికలు ఈ వార్తను చివరి పేజీలో ప్రచురించాయి. అయితే, సదస్సుకు సంబంధించిన విషయాలపై కాకుండా కశ్మీరీ సంస్థల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తూ కథనాలు రాశాయి. డైలీ డాన్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, ది నేషన్ వంటి మీడియా సంస్థలు ఈ సదస్సుకు సంబంధించిన ఇంటర్నేషనల్ న్యూస్



ఏజెన్సీల వార్తలను తమ వెబ్‌సైట్‌లలో ప్రచురించాయి.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సదస్సుకు రాకపోవడం, ప్రధాని మోడీ టేబుల్‌పై భారత్ అని ఉన్న నేమ్ ప్లేట్, సమ్మిట్ కోసం ఢిల్లీలోని మురికివాడలను ఖాళీ చేయించట్ వంటి వాటికే పాకిస్తాన్ మీడియా ప్రాధాన్యమిచ్చింది. అయితే ఇది ఈ సదస్సు విశేషాలు పాకిస్తాన్ ప్రధాన మీడియాలో అంతగా కనిపించకపోయినప్పటికీ ..అక్కడి సోషల్ మీడియాలో మాత్రం బాగా చర్చ జరిగింది. భారత్, పాకిస్తాన్‌ను పోలుస్తూ తమ దేశ పరిస్థితిపై నిరాశ, నిస్పృహలు వ్యక్తం చేశారు. అసలు ఇప్పటి వరకూ పాకిస్తాన్‌లో ఏం జరిగింది? అని సోషల్ మీడియాలో కొందరు పోస్టులు చేశారు. భారత్ ఒకదాని తర్వాత మరొక అంతర్జాతీయ సదస్సులు నిర్వహిస్తూ పోతోంది. పాకిస్తాన్ ఎక్కడుంది? అని కొందరు ట్విటర్ యూజర్లు ప్రశ్నించారు.మరికొందరు రెండు దేశాల చారిత్రక నేపథ్యాలను ప్రస్తావించడంతో పాటు, తమ దేశ దుస్థితికి సైన్యమే కారణమని నిందించారు. పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ భారత్‌తో సత్సంబంధాల కోసం రెండుసార్లు ప్రయత్నించారు. వాణిజ్య సంబంధాలు మెరుగుపరచాలనుకున్నారు. పాకిస్తాన్‌ను ప్రాంతీయ, ప్రపంచ వాణిజ్యానికి రవాణా కేంద్రంగా మార్చాలనుకున్నారు. కానీ, రెండుసార్లూ సైన్యం ఆయన్ను అడ్డుకున్న విషయం ప్రపంచానికి తెలియంది కాదు. 1999లో కార్గిల్, 2014–15లో 'మోడీ కా యార్ గద్దార్' అని ఇమ్రాన్ ఖాన్ ప్రచారం చేశారు. కానీ, భారతీయులు మాత్రం వేగంగా ముందుకు వెళ్తున్నారంటూ కొంత మంది ట్వీట్ చేశారు. జీ20 నిర్వహణ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వేదికపై ఇండియాను గ్లోబల్ సౌత్‌కి ప్రతినిధిగా చూపించాలని అనుకున్నారని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న దేశంగా, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్, ఇక్కడి ప్రజల ప్రయోజనాలను ప్రపంచ వేదిక ముందుంచే ప్రయత్నం చేసిందని పాకిస్తానీ ప్రజలు తమ మనసులో ఉన్నదానిని కుండబద్దలు కొట్టారు. అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు భారత్ వేగంగా అడుగులేస్తోందన్నారు. పాకిస్తానీలు తమ గురించి తాము ఆలోచించుకోవాలని, పాకిస్తాన్ అందులో ఎందుకు భాగం కాలేదో ఆలోచించాలని, పాకిస్తాన్ తన విధానాలను సమీక్షించుకోవాల్సిన అవసారాన్ని భారత్ సాధిస్తున్న పురోగతి పాక్ నేతలకు నొక్కి చెబుతోందనే వారు ఇప్పుడు ఆ దేశంలో పెరుగుతున్నారు.

ప్రసంగాలు, నినాదాలు, ప్రమాణస్వీకారాల వల్ల ఒరిగేదేం లేదనే విషయం పాక్ ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోంది. పాకిస్తాన్ ఇప్పుడు తన ముందున్న అవకాశాలపై దృష్టి పెట్టాలంటున్నారు. పాకిస్తాన్ ప్రజలు ప్రస్తుతం సొంత సమస్యలతో సతమతమవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో పాటు దేశంలో టెర్రరిజం సమస్య కూడా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారత్‌ను నాశనం చేయండి అనే నినాదాలు వింటూ పాక్ ప్రజలు పెరిగారు. భారత్‌ని అవమానించేందుకు ప్రయత్నించారు. కానీ ఇప్పుడు పాక్ ఎక్కడుంది.. భారత్ ఎక్కడుంది అని పాకిస్తానీలు ఆత్మపరిశీలన చేసుకుంటున్నారు. పాకిస్తాన్ ఇప్పటికీ ముందుచూపుతో లేకపోవడం వల్లే ఈరోజు ఈ పరిస్థితుల్లో ఉందని వారికి అర్థమవుతోంది.

# కాంగ్రెస్‌లో ఇంకా కొలిక్కిరాని పంచాయితీ

### భారీగా దరఖాస్తులు వెల్లువ - కుదరని ఏకాభిప్రాయాలు -తలలుపంటుకుంటున్న నేతలు

హైదరాబాద్,సెప్టెంబర్ 13 :అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ కాంగ్రెస్ పార్టీలో గందరగోళ పరిస్థితులు పెరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సరైన అభ్యర్థులు దొరకని పరిస్థితుల్లో ఆ పార్టీ ఇటీవల చేపట్టిన దరఖాస్తుల ప్రక్రియ కొత్త పంచాయితీలకు తెరలేపింది. ఎమ్మెల్యే టికెట్ కావాలని దరఖాస్తు చేసుకున్న వారిలో గ్రామస్థాయి నాయకులు సైతం ఉండడం ఆ పార్టీ దుస్థితికి అద్దంపడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ములుగు, భూపాలపల్లి మినహా అన్ని చోట్లా పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. వారందరిలోనూ టికెట్ తనకే వస్తుందన్న ధీమా ఉండగా వర్గపోరు మరింత పెరిగింది. కొన్నిచోట్ల ఆధిపత్య పోరు తారస్థాయికి చేరగా పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. టికెట్ ఎవరికి వచ్చినా మిగతా వారు వ్యతిరేకంగాపనిచేసే పరిస్థితి కనిపిస్తుంది. వరంగల్, సెప్టెంబర్ 12 తెలంగాణ ప్రతినిధి) : కాంగ్రెస్ పార్టీలో అదే అయోమయ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సరైన వారు దొరక్క ఆ పార్టీ ఆపసోపాలు పడుతున్నది. ఎన్నికల్లో గెలవడం మాట పక్కనబెడితే బీఆర్ఎస్‌కు కనీసం పోటీ ఇచ్చే స్థాయి నేతలు లేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో ప్రజల్లో అధికార పార్టీపై సానుకూలత కొనసాగుతున్నది. ప్రజలకు పదేండ్లుగా దూరంగా ఉంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రతి ఎన్నికల్లోనూ ఓటమి పాలవుతున్నది. పదవుల కోసం రాజకీయం చేస్తుండడంతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు పరిగణలోకి తీసుకోవడం లేదు. ప్రజలకు దగ్గరగా లేకపోవడంతో ఆ పార్టీ తరపున పోటీ చేసే వారు సైతం ఆ పార్టీకి దొరకడం లేదు. జనంతో సంబంధం లేనివారు, ఎన్నికల కోసమే పార్టీలో చేరుతున్న వారే దిక్కవుతున్నారు. బీఆర్ఎస్‌పై పోటీ చేసే అభ్యర్థులు లేక నైరాశ్యం నెలకొన్నది. ఆధిపత్యం కోసం ఆరాటంతో అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ కాంగ్రెస్ తీరు దయనీయంగా ఉంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అసెంబ్లీ స్థానాల్లో ఒకటి రెండు చోట్ల తప్ప కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవలు, వర్గపోరు కొనసాగుతున్నది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎవరూ లేని దుస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఇటీవల దరఖాస్తు ప్రక్రియ చేపట్టింది. దీంతో గ్రామ స్థాయి నాయకులు సైతం ఎమ్మెల్యే టిక్కెట్ కావాలని దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసిన అందరూ ఒక్కటే కావడంతో కొన్ని సెగ్మెంట్ల విభిన్న పరిస్థితులు నెలకొన్నాయి. మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు సెగ్మెంట్‌లోనూ మండల స్థాయి నాయకులు వారితో సమానంగా టిక్కెట్ కోసం పోటీ పడుతున్నారు. ఈ సెగ్మెంట్లలో అందరూ ఒక్కటే అనే పరిస్థితి వచ్చింది. దరఖాస్తు చేసిన అందరిలోనూ టిక్కెట్ తమకే అనే ధీమా కనిపిస్తున్నది. ఈ పరిస్థితితో కాంగ్రెస్ శ్రేణుల్లో అయోమయం మరింత పెరుగుతున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 అసెంబ్లీ సెగ్మెంట్లలో ములుగు, భూపాలపల్లి మినహా అన్ని స్థానాల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రక్రియతో ఎక్కువ నియోజకవర్గాల్లో వర్గపోరు పెరిగింది. జనగామ నియోజకవర్గంలో పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ఎర్రమళ్ల సుధాకర్, గిరి కొండల్‌రెడ్డి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. పొన్నాల, కొమ్మూరి వర్గాలు ఇప్పటికే వర్గాలుగా విడిపోయాయి. మరో ఇద్దరు దరఖాస్తు చేసుకోవడంతో వర్గాలు పెరిగాయి. స్టేషన్ ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య, చేపూరి వినోద్, డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ, గంగారపు అమృతరావు, డాక్టర్ రాజమౌళి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎవరికి టిక్కెట్ వచ్చినా మిగిలిన వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసే పరిస్థితి ఉన్నది. పాలకుర్తి నియోజకవర్గంలో అనుమాండ్ల ఝాన్సీరెడ్డి, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, లక్ష్మీనారాయణనాయక్, బండి సుధాకర్‌గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. ముగ్గురూ నియోజకవర్గానికి కొత్తవారే. బీఆర్ఎస్ అభ్యర్థితో పోటీపడే నేత లేకపోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నది. డోర్నకల్ నియోజకవర్గంలో జాటోత్ రాంచంద్రునాయక్, మాలోత్ నెహ్రూనాయక్, నునావత్ భూపాల్‌నాయక్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నలుగురు తలో దిక్కు అన్నట్లుగా ఉండడంతో ఇక్కడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అయోమయంలో ఉన్నాయి. మహబూబాబాద్ సెగ్మెంట్‌లో బలరాంనాయక్, బెల్లయ్యనాయక్, భూక్యా మురళీనాయక్, నునావత్ రాధ, నునావత్ రమేశ్, దస్రూనాయక్ దరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువ మంది ఆశావహులు ఉండడంతో ఎవరికి టిక్కెట్ వచ్చినా మిగిలిన వారు ప్రతికూలంగా చేసే అవకాశం ఉన్నది. నర్సంపేట నియోజకవర్గం నుంచి దొంతి మాధవరెడ్డి, కత్తి వెంకటస్వామి దరఖాస్తు చేసుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ రెండువర్గాలు విడిపోయి ఉన్నది. వీరిలో ఎవరికి రాకున్నా ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటారని ప్రచారం జరుగుతున్నది

. వరంగల్ తూర్పు సెగ్మెంట్‌లో మాజీ మంత్రి కొండా సురేఖ, డీసీసీ అధ్యక్షురాలు మధ్య వర్గపోరు కొనసాగుతున్నది. వీరిద్దరితో పాటు ఎంబాడి రవీందర్, అజ్మతుల్లా హుస్సేని టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కాంగ్రెస్ నాలుగు గ్రూపులుగా మారింది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి గందరగోళంగా ఉన్నది. డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, మరో నేత జంగా రాఘవరెడ్డి మధ్య ఇప్పటికే వర్గపోరు కొనసాగుతున్నది. వీరికి తోడు కట్ల శ్రీనివాస్, రేపల్లె శ్రీనివాస్, తకళ్లపల్లి సారిక, రేపల్లె రంగనాథ్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వర్ధన్నపేట నమిండ్ల శ్రీనివాస్, కేఆర్ నాగరాజు, బక జడ్సన్, సిరిసిల్ల రాజయ్య, సుంచు రవి, బందెల భద్రయ్య, పులి అనిల్, ఆనంద్‌కుమార్, నరుకుడు వెంకటయ్య, యాకస్వామి, పెరుమాండ్ల రామకృష్ణ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నవారిలో ఉన్నారు. వీరిలో నియోజకవర్గ స్థాయి నేతలు ఎవరూ లేకపోవడంతో సెగ్మెంట్‌లోని కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొన్నది. పరకాల నియోజకవర్గంలో ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, కొండా మురళీధర్‌రావు, అవేలి దామోదర్, కటూరి దేవేందర్‌రెడ్డి, బొమ్మతి విక్రమ్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ ఇప్పటికే రెండు, మూడు వర్గాలు విడిపోయింది. టిక్కెట్ల దరఖాస్తు తర్వాత వర్గాలు మరిన్ని పెరిగాయి.

# జనాలను నమ్ముకున్న నాయకుడు కెసిఆర్

# జమిలిని నమ్ముకున్న నాయకుడు మోడీ

### మోడీకి, సిఎం కెసిఆర్ దాంట్లో పోటీ లేదు : హరీశ్‌రావు


సిద్దిపేట,సెప్టెంబర్13: తెలంగాణలో జనాలను నమ్ముకున్న నాయకుడే నిలబడతాడు.. జమిలిని నమ్ముకున్న నాయకుడు కాదు అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. నల్లాలు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా..? నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ కావాలా? అనే విషయాన్ని ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణ సమాజం మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకుందని మంత్రి తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సన్నాహక కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎట్లా ఉండాలంటే సతీష్ బాబు లాగా ఉండాలే. నిజాయితీగల శాసనసభ్యుడు అని ప్రశంసించారు. ఆ రోజుల్లో గులాబీ జెండాకు ఉత్తర తెలంగాణలో అడ్డా అంటే మాకు కెప్టెన్ లక్ష్మీకాంతరావు. కొన్ని వందలసార్లు ఉద్యమంలో అన్నం పెట్టి ఆతిథ్యం ఇచ్చినటువంటి గొప్ప ఇల్లు మా సతీష్ అన్నది. తెలంగాణ కోసం గట్టిగా నిలబడేటువంటి మంచి మనసున్న కుటుంబం మా కెప్టెన్ కుటుంబం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎవరినడిగినా మూడోసారి ఎవరు ముఖ్యమంత్రి అంటే కేసీఆర్ అనే సమాధానం వస్తుందని, హుస్నాబాద్‌లో కూడా మూడోసారి సతీష్ కుమార్‌ను గెలిపించుకుందాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో తండాలు గ్రామపంచాయతీలు అయ్యాయి. గౌరెల్లి ప్రాజెక్టు పూర్తవుతుందంటే ఇది కేవలం కేసీఆర్ వలన సాధ్యమైందన్నారు. మిడ్ మానేర్ ద్వారా గోదావరి నీళ్లను హుస్నాబాద్ నియోజకవర్గానికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. గండి మహాసముద్రం ఏడాది లోపల నిర్మించి నిలిచామన్నారు. గౌరెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారు. అయినా సరే గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి అంటే అది కేసీఆర్ వల్లనే సాధ్యమైందని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీది దొంగ డిక్లరేషన్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో 2000 పెన్షన్ ఇచ్చారా..? కల్యాణ లక్ష్మి ఇచ్చారా..? మిషన్ భగీరథ మంచినీళ్లు ఇచ్చారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓట్లు అడుగుతదని నిలదీశారు. చీప్ ట్రిక్కులకు మాయమాటలకు ప్రజలు మోసపోవద్దు. తెలంగాణ సమాజం మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి చేయాలని సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకుంది. గులాబీ సైనికులుగా మనం ప్రతి ఇంటికి వెళ్లి వాస్తవాలను ప్రజలకు వివరించాలని హరీశ్‌రావు సూచించారు. రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ బిచాణ ఎత్తేసింది.. ఓటమి భయంతోనే బీజేపీ జమిలి ఎలక్షన్లు అంటుందని మంత్రి ధ్వజమెత్తారు. తెలంగాణలో జనాలని నమ్ముకున్న నాయకుడే నిలబడతాడు..

జమిలిని నమ్ముకున్న నాయకుడు కాదని చెప్పారు. ఇండియా ? పాకిస్తాన్ మధ్య కొట్లాట, హిందూ ముస్లింల కొట్లాట పెట్టి బీజేపీ గెలవాలనుకుంటుందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను నూకలు బుక్కమన్న బీజేపీకి నూకలు లేకుండా చేశారు ప్రజలు. కాంగ్రెస్, బీజేపీ తిట్లలో పోటీపడితే మనమేమో కిట్లతో పోటీ పడుతున్నాము. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలు అమలు చేస్తున్నాం. తిట్లు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి..

కిట్లు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయండి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు లక్ష్మీకాంతరావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు వొడితెల సతీష్ కుమార్, జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన విధానాన్ని ప్రవేశపెట్టనున్న విద్యాశాఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 1): డిగ్రీలో విద్యార్థుల అటెండెన్స్‌కు మార్కులు వేసే నూతన విధానాన్ని ఉన్నత విద్యాశాఖ ప్రవేశపెట్టనున్నది. ఈ విద్యాసంవత్సరం నుంచి డిగ్రీలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానం అమలులో భాగంగా విద్యార్థుల అటెండెన్స్‌కు క్రెడిట్స్ జారీ చేస్తారు. దీంతో విద్యార్థులు తరగతులకు హాజయ్యేందుకు ఉత్సాహం చూపుతారని అధికారులు భావిస్తున్నారు. పాఠ్యాంశాలను బట్టీ పట్టడానికి స్వస్తి పలికి.. క్లాస్‌రూంలో కుస్తీ పట్టేలా సంస్కరణలను తెస్తున్నారు. ఫలితంగా ఇంటర్నల్స్.. సెమిస్టర్ పరీక్షల మార్కులు మారిపోతాయి. 50 శాతం మార్కులను సెమినార్లు, ఫీల్డ్ స్టడీ విజిట్స్ వంటి వాటి ద్వారా కేటాయిస్తారు. మరో 50 శాతం మార్కులను సెమిస్టర్ పరీక్షలకు నిర్వహిస్తారు. గతంలో కొన్ని వర్సిటీల్లో ఇంటర్నల్స్‌కు 30 -40మార్కులు, సెమిస్టర్ పరీక్షలకు 70-60 మార్కులను అమలుచేస్తున్నారు. ఇంటర్నల్స్‌కు 50



మా ర్కులు, సెమిస్టర్ పరీక్షలను 50 మార్కులు కేటాయిస్తారు. అన్ని వర్సిటీల్లో ఈ మార్కు ల కేటాయింపు ఒకే తరహాలో ఉండనున్నది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) సిఫారసుల మేరకు ఈ విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో నిరంతరం సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) అమలు చేయాలని నిర్ణయించారు. ఉన్నత విద్యామండలి, వర్సిటీలు ఈ విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించాయి. ఇందుకు కమిటీలను నియమించనున్నాయి. ప్రస్తుతం విద్యార్థులు బట్టీ విధానంలో పరీక్షలు రాస్తున్నారు. సర్టిఫికెట్లు పొందుతున్నారు. కానీ వారు పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలను ఆర్జించలేకపోతున్నారు. దీనికి పరిష్కారంగా సీసీఈ విధానాన్ని ప్రతిపాదించారు. డిగ్రీ పరీక్షల మూల్యాంకనలో బ్లూమ్స్ విద్యాలక్ష్యాలను అనుసరిస్తారు. పరీక్షలను నిర్వహించి, విద్యార్థి పరిజ్ఞానాన్ని మూల్యాంకనం చేస్తారు. విద్యార్థి సంజ్ఞానాత్మక వికాసానికి దోహదపడేలా ఈ విద్యాలక్ష్యాలను రూపొందించారు. ఈ వర్గీకరణలో ఆరు స్థాయిల నైపుణ్యాలున్నాయి. జ్ఞప్తికి తెచ్చుకోవడం, అవగాహన చేసుకోవడం, విశ్లేషించడం, అప్లికేషన్ (వినియోగించడం), మూల్యాంకనం చేయడం, సృజనాత్మకతను ప్రదర్శించడం వంటి లక్ష్యాలున్నాయి. వీటిని పరిగణనలోకి తీసుకొని, ప్రశ్నపత్రాలు, అసైన్‌మెంట్లను సిద్ధం చేస్తారు.

# విమానంలో ఒక జంట టాయిలెట్‌లో సెక్స్ చేస్తూ కెమెరాకు చిక్కింది

విమానంలో ఒక జంట టాయిలెట్‌లో సెక్స్ చేస్తూ కెమెరాకు చిక్కింది. ఈ జంట వీడియో కూడా సోషల్ మీడియా లో వైరల్‌గా మారింది. విమానం లూటన్ నుంచి ఇబిజాకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది.వైరల్ వీడియోలో దంపతులు పట్టుబడటంతో తోటి ప్రయాణిక ు లు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈజీజెట్ వి మానాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన సెప్టెంబర్ 8న జరిగింది. క్యాబిన్ సిబ్బంది కూడా భయంతో చుట్టూ నిలబడి ప్రయాణీకుల కోసం వేచి ఉన్నారు.వీడియోలో, తలుపు తెరిచినప్పుడు, జంట ప్యాంటు ఇద్దరూ మోకాళ్ల వరకు చూడవచ్చు. తలుపు తెరవగానే జనం ఒక్కసారిగా శబ్దం చేయడంతో లోపల ఉన్న వ్యక్తి కూడా తలుపులు మూసే ప్రయత్నం



చేశాడు.ఓ మై ఫీలింగ్ గాడ్," అని స్త్రీ చెప్పడం కనిపిస్తుంది. ఈ వీడియోను ఆమె స్నేహితుడు చిత్రీకరిస్తున్నాడు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ వీడియోను 3.6 మిలియన్ల మంది వీక్షించారు. ఈ ఘటన కారణంగా దంపతులను పోలీసులకు అప్పగించినట్లు ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు.

# జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి...ఢిల్లీ లో పిలుపు

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలి...ఢిల్లీ లో పిలుపు

కడప కో ఎడిటర్ దేశ విద్యా విధానానికి నష్టాన్ని చేకూర్చే జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల్ని కాపాడే పాత పెన్షన్ ను పునర్ధించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ అండ్ కాలేజీ, టీచర్స్ ఆర్గనైజేషన్ మరియు జాయింట్ ఫోరమ్ ఫర్ మూవ్మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద పెద్దఎత్తున ధర్నా జరిగింది..కార్పొరేట్లకు లాభం చేకూర్చే ప్రైవేటీకరణకు దారి తీసే విద్య మొత్తం వ్యాపారమయం చేసే జాతీయ విద్యా విధానం వల్ల తీవ్ర నష్టమని, భవిష్యత్తులో కార్పొరేట్ల కు లాభాలు చేకూర్చే జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాల్సిందేనని ముక్త కంఠంతో దేశంలో ఉన్న అన్ని అధ్యాపక ,ఉపాధ్యాయ సంఘాలు వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల హక్కుగా ఉన్న పెన్షన్ ని బిక్షగా మార్చి ఈరోజు నూతన పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి, ఉద్యోగుల హక్కుల్ని అందించేటువంటి విధానాన్ని రద్దు చేయాల్సిందేననిడిమాండ్ చేశారు. పెన్షన్లకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పేరు పెట్టినా ,పాత పెన్షన్ విధానానికి సాటి రావని, వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలు పెర్మినెంట్ ఉద్యోగాలు పూర్తి చేయలేదని, కనుక వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ మొత్తాన్ని పర్మినెంట్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి పరీక్షల విధానం పేరుతో రాష్ట్ర హక్కులను హరిస్తున్నటువంటి




కేంద్ర ప్రభుత్వం వైఖరిని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న రాజ్యాంగబద్ధ ఇవ్వాలని డిమాండ్ చేశారు..నీట్ లాంటి పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యను,యూనివర్సిటీ లను,జాతిని ప్రవేటికరణ నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు.

డిమాండ్....

**జాతీయ విద్యావిధానం2020 ని రద్దు చేయాలి**

పాతపెన్షన్ ని పునరుద్ధరణ చేయాలి.

లిలి అన్ని రకాల కామన్ ఎంట్రన్స్ స్పెషల్ రద్దు చేయాలి.. 10% నిధులను జీడిపిలో విద్య కోసం కేటాయించాలి.కాంట్రాక్టు ,వుట్సోర్సింగ్ వారిని మొత్తం కూడా రెగ్యులర్ చేయాలి.. అధ్యాపక ,ఉపాధ్యాయులు పోస్టు అన్నిటిని భర్తీ చేయాలి..

ఎస్సీ, ఎస్టీ ,ఓబీసీలు మరియు మైనార్టీలకు ఇచ్చే స్కాలర్షిప్ లను పునర్ధించాలి. దేశ విద్యా విధానంలో సెక్యులర్, డెమొక్రటిక్ అండ్ సైంటిఫిక్ అంశాలు ఉండేటట్లుగా పాఠ్యాంశాలు రూపొందించాలి.

లిలిమల్టీకల్చరల్, మల్టీ రిలీజియన్స్, మల్టీ లాంగ్వేజస్ అండ్ కల్చరల్ ఐడెంటిఫిని గుర్తించాలి .

లిలిపాఠశాల నుంచి కళాశాల వరకు విద్యార్థి సంఘాలు ఎన్నికలు నిర్వహించాలి..%ూఖీ×% జాతీయ ప్రధాన కార్యదర్శి %జ చీ% భారతి., లతో పాటు వివిధ సంఘాల జాతీయ నాయకులు ఇంద్రశేఖర్, అజిత్ నారాయణ మిశ్రా,అరుణకుమార్, మహంతి మిశ్రా,గుప్త,%వీదీ%.సత్యం, %ఎ%. నరసింహారెడ్డి... తదితరులతో పాటు ఆంధ్ర ప్రదేశ్ నుండి యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు %చీ%. వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు %దీ%. లక్షిరాజ, %చీ%. అరుణకుమారి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు %ాఖ%. జాబీర్,%చీ=% జిల్లా అధ్యక్షుడు %ఖ%. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి %ూ%. సుందరయ్య లు పాల్గొన్నారు.

# బాబు బెయిల్ కి అస్సలు అప్లై చేయలేదా ....?

### ఇంత నాటకాలు ఎదుకు....

గత రెండు మూడు రోజులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయో మన అందరికీ తెలిసిందే.తెలుగు పార్టీ అధినేత, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి శ్రీ నారా చంద్ర బాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ స్కాం లో %ూ%1 నిందితుడిగా పరిగణించి సిబిఐ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే.14 రోజుల పాటు రాజముండ్రి సెంట్రల్ జైలు లో రిమాండ్ లో ఉంచాలని కోర్టు ఆదేశాలు ఇవ్వడం తో చంద్రబాబు నాయుడు ని అక్కడికి షిఫ్ట్ చేసారు.చంద్ర బాబు అరెస్ట్ కి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కార్యాలకర్తలు బందులు, రాస్తారోకోలు నిర్వహించారు.తెలుగు దేశం పార్టీ కి మద్దతుగా జనసేన పార్టీ కూడా నిలిచి, ఆ పార్టీ నాయకులూ కూడా ఈ బంద్ లో శాంతియుతంగా పాల్గొన్నారు.అయితే లేటెస్ట్ గా వినిపిస్తున్న వార్త ఏమిటంటే అసలు ఇప్పటి వరకు చంద్రబాబు నాయుడు




తరుపున ఉన్న లాయర్ ఇప్పటి వరకు బెయిల్ కి అప్లై చేయలేదట.బెయిల్ కి అప్లై చెయ్యకుండానే నాటకాలు ఆడుతున్నారని వైసీపీ ప్రభుత్వ మద్దతు దారులు తెలియచేస్తున్నారు.జైలు లో కూర్చొని సింపతీ డ్రామా వేసేందుకే నేడు చంద్ర బాబు ప్రయాణం చేస్తున్నాడని, ఇలాంటి నాటకాలు ఆడడం ఆయనకీ కొత్తేమి కాదని అంటున్నారు.మరో పక్క చంద్ర బాబు నాయుడు జైలు కి వెళ్లడాన్ని తట్టుకోలేక 27 మంది తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఆత్మహత్య చేసుకొని చనిపోయారని, త్వరలోనే బాలయ్య బాబువారి కుటుంబాలను సందర్శించి పరామర్శించబోతున్నాడని టాక్.ఇదంతా చూస్తుంటే ఒక పక్కా స్క్రిప్ట్ ప్రకారమే యవ్వారం నడిపిస్తున్నట్టు ఉందని కొంతమంది నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఎందుకంటే నిన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బంద్ లో తెలుగు దేశం పార్టీ నాయకులూ అంత ఉత్సాహంగా పాల్గొనలేదు.

తెలుగు దేశం పార్టీ శ్రేణుల కంటే సపోర్టుగా నిలబడిన జనసేన పార్టీ కార్యకర్తలే బంద్ లో ఎక్కువగా పాల్గొన్నారని, అలాంటిది 27 మంది ఆత్మహత్య చేసుకొని చనిపోయారు అంటే నమ్మశక్యంగా లేదని, ప్రతీ రోజు చనిపోయే వారి లిస్ట్ కనుక్కొని, చంద్ర బాబు అరెస్ట్ ఖాతాలో వేసుకున్నారు అంటూ సోషల్ మీడియా లో కామెంట్స్ వినిపిస్తున్నాయి.

మావో పక్క చంద్ర బాబు నాయుడు కనీసం మూడు నెలలపాటు జైలు నుండి బయటకి వచ్చే ఛాన్స్ లేదని కూడా అంటున్నారు.అదే కనుక జరిగితే తెలుగు దేశం పార్టీ కి ప్లస్ అవుతుందా, లేదా మైనస్ అవుతుందా అని విశ్లేషకులు ఆరాలు తీస్తున్నారు

# బాబు అరెస్టుకు నిరసనగా ఐటీ ఉద్యోగుల మానవహారం

అమరావతి, సెప్టెంబర్ 13): స్కిల్ డెవలప్?మెంట్ కేసు లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సాఫ్ట్ వేర్? ఉద్యోగులు ఆందోళనకు దిగారు. రాజకీయ కక్షతోనే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిని అర్ధరాత్రి అరెస్టు చేశారంటూ హైదరాబాద్ గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ వద్ద ఐటీ ఉద్యోగులు భారీ నిరసన చేపట్టారు. 'ఐ యామ్ విత్ సీబీఎన్ ప్లకార్డులతో

ఉద్యోగులు ధర్నా చేపట్టారు. విప్రో సర్కిల్?లో జరిగిన ఈ నిరసనలో వేలాది మంది ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు. 'సైకో పోవాలి – సైకిల్ రావాలి' అంటూ సాఫ్ట్?వేర్ ఉద్యోగులు నినాదాలు చేశారు. వెంటనే చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు ఉపసంహరించుకోని.. ఆయనను విడుదల చేయాలని వారంతా డిమాండ్ చేశారు. ఈ నిరసనతో విప్రో జంక్షన్?లో ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి లేదంటూ ఉద్యోగులను వెనక్కి పంపుతున్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా హైదరాబాద్?లోని విప్రో సర్కిల్? వద్ద ఐటీ ఉద్యోగులు



మానవహారం నిర్వహించారు. ఆయన వల్లే ఇప్పుడు తామీస్థాయిలో ఉన్నామని వాపోయారు. ఐటీ ఉద్యోగుల నినాదాలతో హోరెత్తిన విప్రో సర్కిల్?.. భారీగా పోలీసులు మోహరించారు. పోలీసులు మోహరించిన ఉద్యోగులు వెనక్కి తగ్గలేదు. న్యాయం కావాలంటూ నినాదాలు చేశారు. విప్రో సర్కిల్? నుంచి ఔటర్? రింగ్? రోడ్డు వరకు ఐటీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు.

అయితే ఐ యామ్? విత్? సీబీఎన్? కార్యక్రమానికి మాత్రం పోలీసులు ఎలాంటి అనుమతిని ఇవ్వలేదు. తమకు జీవితాలను ప్రసాదించిన చంద్రబాబుపై వెంటనే కేసులు ఎత్తివేయాలని ఐటీ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వచ్చే ఎన్నికల్లో తమ తడాఖా ఏంటో చూపిస్తామని ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వానికి సవాల్? విసిరారు. చంద్రబాబు

అరెస్టు కక్ష సాధింపు చర్యగా ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఆయనపై అవినీతి మరకలు అంటించేందుకు.. ఏపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. నారా చంద్రబాబును అక్రమ కేసులతో అరెస్టు చేసిన జైలులో పెట్టారని ఆవేదన చెందారు. ఏపీలో నాలుగేళ్లుగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని కుండబద్దలు కొట్టారు.

# జగన్ ఢిల్లీ టూర్

### ఆయనేనా టార్గెట్.....?



ఏపీ సీఎం జగన్ ఢిల్లీ టూర్ గురించే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. లండన్ పర్యటన ముగించుకుని వచ్చిన జగన్%ా%అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్, జైలు కెళ్లిన తర్వాత పరిణామాలు, శాంతిభద్రతల పరిస్థితులపై ఆరా తీశారు. ఇక జగన్ ఇవాళో రేపో ఢిల్లీ వెళ్లనున్నారనే ప్రచారం పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది.ఈ నేపథ్యంలో జగన్ ఢిల్లీ పర్యటన అంతర్యమేంటీ?,అకస్మాత్తుగా సీఎం జగన్ హస్తిన పయనానికి గల కారణాలేంటీ..?కేంద్ర పెద్దలను ఎందుకు కలుస్తున్నారు..? ఇదే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఎక్కడ చూసిన ప్రధాన చర్చ.ప్రధానంగా చంద్రబాబు అరెస్ట్ ను పలు జాతీయ పార్టీలు తప్పుబట్టాయి. ఇక దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు సీఎం జగన్. ఈ నేపథ్యంలో చంద్రబాబు అరెస్ట్ పై కేంద్ర పెద్దలు ఏమైనా ప్రశ్నిస్తారా? లేక సీఎం జగన్ ను సమర్థించేలా వ్యవహరిస్తారా? అన్నదానిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఒకవేళ చంద్రబాబు అరెస్టు ప్రస్తావన వస్తే ఏపీలో తాజా పరిణామాలను ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి జగన్ తీసుకెళ్తారని తెలుస్తోంది.ఇక అలాగే దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదిస్తోంది బీజేపీ. అయితే ఏపీలో ఎన్నికలకు జూన్ వరకు గడువు ఉండటంతో ముందస్తు ఎన్నికలకు వెళ్లేలా ఏమైనా చర్చ జరుగుతుందా? అన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జగన్ టూర్‌పై రకరకాల గాసిప్స్ వినిపిస్తున్నాయి. అయితే వైసీపీ నేతలు మాత్రం ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పోలవరం ప్రాజెక్టుకి నిధులు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడిగేందుకే సీఎం జగన్ ప్రధాని అపాయింట్ మెంట్ కోరారని చెబుతున్నారు. మొత్తానికి సీఎం జగన్ ఢిల్లీ టూర్ టీడీపీ నేతల్లో టెన్షన్ పుట్టిస్తుండగా ఏపీలో హాట్ టాపిక్ మారింది.

# చంద్రన్న బెయిల్ మీద రావడం వారికి ఇష్టం లేదా

### – సిబిఐ మాజీ డైరెక్టర్ నాగేశ్వర్ రావు




మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును రిమాండ్‌కు పంపుతూ విజయవాడ ఏసీబీ స్పెషల్ కోర్టు ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో జరుగుతున్న పరిణామాలపై సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విచిత్రంగా ఇప్పటి వరకు చంద్రబాబు బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉందని వ్యాఖ్యానించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు.పోలీసులు ఏ వ్యక్తినైనా నాన్ బెయిలబుల్ నేరం కింద అరెస్ట్ చేస్తే.. అరెస్టు చేసిన వ్యక్తికి సంబంధించిన న్యాయవాదులు మొట్టమొదటిగా చేయాల్సింది సంబంధిత కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అప్పుడు కోర్టు పోలీసుల రిమాండ్ అప్లికేషన్‌తో పాటుగా అరెస్టైన వ్యక్తి బెయిల్ పిటిషన్‌పై కూడా వాదనల్ని వింటుంది అన్నారు. అప్పుడు కోర్టు అరెస్టు చేసిన వ్యక్తిని రిమాండ్‌కు పంపడం.. లేని పక్షంలో పోలీసుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వడం.. లేకపోతే బెయిల్ మంజూరు చేయడం వంటి తగిన ఉత్తర్వులను జారీ చేస్తుంది అన్నారు.చంద్రబాబును సెప్టెంబర్ 9న ఉదయం అరెస్ట్ చేసిన విషయాన్ని నాగేశ్వరరావు గుర్తు చేశారు. చంద్రబాబు అరెస్ట్ మెమో ప్రకారం కోర్టు నుంచి బెయిల్ కోరవచ్చు అని స్పష్టంగా పేర్కొన్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు తరఫున లాయర్లు అదే రోజున (9-9-2023) బెయిల్ కోసం ఏసీబీ స్పెషల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉంటే బావుండేది అన్నారు. కానీ వారు అలా చేయలేదని.. దానికి బదులుగా, వారు చంద్రబాబు రిమాండ్‌కు వ్యతిరేకంగా వాదనలు వినిపించారని గుర్తు చేశారు. డిఫెన్స్ న్యాయవాది అరెస్టు చేసిన వ్యక్తి బెయిల్ కోసం దరఖాస్తు చేయనప్పుడు..




## యమహా మాన్‌స్టర్ ఎనర్జీ MotoGP స్పెషల్ ఎడిషన్ టూ-వీలర్స్ లాంచ్

దిల్లీ: యమహా ఇండియా.. భారత్‌లో మూడు యమహా మాన్‌స్టర్ ఎనర్జీ MotoGP స్పెషల్ ఎడిషన్ టూ-వీలర్లను విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఎడిషన్ ద్విచక్ర వాహ నాలు పరిమిత యూనిట్లలో మాత్రమే అందుబాటులో ఉంటాయిసెప్టెంబరు 3వ వారం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ ప్రీమియం బ్లూ స్క్వేర్ అవుట్‌లెట్లలో వీటిని కొనుగోలు చేయొచ్చు.

మోడళ్లలో -=15వీ, మీ-15 ఎ2.0, ఋఎ = 125 హైబ్రిడ్ మోడళ్లు ఉన్నాయి. యమహా మాక్సీ-స్పోర్ట్స్ స్కూటర్ 155 ప్రత్యేక మోటోజీపీ ఎడిషన్‌ను త్వరలో విడుదల చేయనుంది. యమహా -=15వీ% ధర రూ.1,97,200 (ఎక్స్-షోరూం),-15 ఎ%2.0 ధర రూ.1,72,700 (ఎక్స్-షోరూం),హైబ్రిడ్ ధర



రూ.92,330 (ఎక్స్-షోరూం)గా కంపెనీ నిర్ణయించింది.

# గోల్డ్ లవర్స్‌కి తీపి కబురు

## బంగారం, వెండి ధరలు పతనం

### - వెయ్యి రూపాయలు పతనమైన వెండి ధర
### -24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రా. రూ.380 క్షీణత

భారతీయ మార్కెట్లో రెండు రోజులు వరుసగా పెరిగిన వెండి బంగారం ధరలు (సెప్టెంబర్ 13, 2023 )బుధవారం దిగి వచ్చాయి. దేశవ్యాప్తంగా వెండి బంగారం ధరలు తగ్గముఖం పట్టాయి.22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.340 మేర తగ్గింది. అలాగే 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ.380లు తగ్గి 59,450 పలుకుతోంది. వెండి కిలో ఏకంగా వెయ్యి రూపాయిలు క్షీణించింది. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి 73,500గా ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి.



మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజఽ%)లో పతనాన్ని నమోదు చేశాయి. అక్టోబరు 5, 2023న మెచ్యూర్ అయ్యే గోల్డ్ ఫ్యూచర్స్, రూ. 74 లేదా 0.13 శాతం స్వల్ప తగ్గుదల నమోదు చేసిన తర్వాత, 10 గ్రాములకు రూ. 58,592 వద్ద ఉంది. క్రితం ముగింపు రూ.58,626గా నమోదైంది. అదేవిధంగా డిసెంబర్ 5, 2023న వెండి ఫ్యూచర్స్ రూ. 385 లేదా 0.54 శాతం పతనాన్ని చవిచూశాయి .మునుపటి ముగింపు రూ. 71,934తో పోలిస్తే కిలోకు రూ. 71,750 వద్ద ఉన్నాయి.

అంతర్జాతీయ మార్కెట్

అంతర్జాతీయ మార్కెట్లో కూడా బుధవారం నాడు బంగారం ధరలు పడిపోయాయి. అయితే మునుపటి సెషన్‌లో రెండు వారాల కనిష్ట స్థాయికి స్వల్పంగా అధిగమించాయి. . అమెరికా మార్కెట్, ద్రవ్యోల్బణ డేటా, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత పెంచుతుందా అనే కీలక అంశాలకోసం ఇన్వెస్టర్లు ఎదురు చూస్తున్నారు. తాజా మెటల్ నివేదిక ప్రకారం స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 0.1 శాతం తగ్గి 1,910.87 డాలర్లు వద్ద ఉంది. ఆగస్టు 25 తరువాత నిన్న(మంగళవారం) 1,906.50 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. స్పాట్ సిల్వర్ ఔన్స్‌కు 0.8 శాతం తగ్గి 22.92 డాలర్ల స్థాయికి చేరుకుంది.

మరోవైపు దేశీయ స్టాక్‌మార్కెట్లు ప్రారంభ నష్టాలనుంచి భారీగా కోలుకున్నాయి.సెన్సెక్స్ ఏకంగా 330 పాయింట్లకు పైగా ఎగియగా, నిఫ్టీ 20090 వద్ద రికార్డు స్థాయిలో కొనసాగుతోంది.

## సాక్షి మనీ మంత్రా: వారెవ్వా.

# నిఫ్టీ! ఆల్‌టైం రికార్డ్




దేశీయస్టాక్‌మార్కెట్లు జోరుమీద ఉన్నాయి. కీలక సూచీలు రెండూ దలాల్‌స్ట్రీట్‌లో మెరుపులు మెరిపించాయి. ఆరంభంలో స్తబ్దుగా ఉన్నప్పటికీ ఆ తరువాత నుంచి పుంజు కున్నాయి.

చివరికి సెన్సెక్స్ 246 పాయింట్లు లేదా 0.37 శాతం లాభంతో 67,467 వద్ద ముగియగా, నిఫ్టీ 77 పాయింట్లు లేదా 0.38 శాతం లాభంతో 20,070 వద్ద ముగిసింది. తద్వారా నిఫ్టీ చరిత్రలో తొలిసిర 20వేలకు ఎగువన ముగియడం విశేషం.

బలహీనమైన అంతర్జాతీయ సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయ సూచీలు లాభపడ్డాయి.ముఖ్యంగా ఆగస్టులో దేశీయ %జూ×% ద్రవ్యోల్బణం 6.83 శాతానికి చల్లబడడం, పారిశ్రామిక ఉత్పత్తి డేటా భారత ఆర్థికవ్యవస్థ పటిష్టతపై ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచాయి.

దాదాపు అన్ని రంగాల షేర్లులాభపడ్డాయి. ప్రధానంగా మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్స్ లాభాలు మార్కెట్లకు ఊత మిచ్చాయి. గ్రాసిం, కోల్ ఇండియా, టాటా కన్స్యూమర్, ఎయిర్టెల్, టైటన్ టాప్ గెయినర్స్‌గానూ, జియో ఫైనాన్షియల్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎం అండ్‌ఎం లార్సెన్, అదానీ పోర్ట్స్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి.

రూపాయి: గత ముగింపు 82.92తో పోలిస్తే డాలర్ మారకంలో దేశీయ కరెన్సీ రూపాయి స్వల్ప నష్టంతో 82.98 వద్ద ముగిసింది.



## నెలరోజులపాటు మాంసాహారం తినడం మానేస్తే ఏమవుతుందో తెలుసా?


భారతదేశంలో హిందువులు చాలా సందర్భాలలో మాంసాహారాన్ని తినడం మానేస్తూ ఉంటారు. కార్తీకమాసం శ్రావణమాసం ఆషాడమాసం అంటూ ఇలా నెలల ప్రకారం మాంసాహారం తినకుండా ఉంటారు.అంతేకాకుండా పెళ్లి ముహూర్తం పెట్టుకున్న తర్వాత పెళ్లి అయిపోయే వరకు కూడా వధువు వరులు వారి తల్లిదండ్రులు కూడా మాంసాహారాన్ని ముట్టుకోకూడదని చెబుతూ ఉంటారు. ఇలా కొంతమంది చాలా రోజులపాటు అసలు మాంసాహారమే తినకుండా ఉంటారు. అయితే ఒకవేళ నెలరోజుల పాటు మాంసాహారం తినకుండా ఉంటే శరీరంలో ఎటువంటి మార్పులు చోటు చేసుకుంటాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..ఎంతోమంది మాంసాహారాన్ని విడిచి శాఖాహారం వైపుగా ఆసక్తి చూపిస్తున్నారు. శాఖాహారంలో మొక్కల ఆధారిత ఆహారాలు అధికం. ఇవి పోషక అవసరాలను కూడా తీరుస్తాయి. మొక్కల ఆధారిత ఆహారంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పేగు కదలికలను నియంత్రించి ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను అందిస్తుంది. ఫైబర్ తీసుకోవడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది. మొక్కల ఆధారిత ఆహారానికి మారడం మరో ముఖ్య కారణం బరువు పెరగకుండా ఉండడం. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారు మాంసాహారాన్ని మానేయాలి. పూర్తిగా శాకాహారం పైనే ఆధారపడాలి. జంతు ఉత్పత్తులతో పోలిస్తే శాఖాహార ఉత్పత్తుల్లో కేలరీలు తక్కువగా ఉంటాయి.

## ఈ లక్షణాలు గుండె ఆగిపోవడానికి 24 గంటల ముందు కనిపిస్తాయి..గుర్తుపెట్టుకోండి!

ఇటీవలి కాలంలో గుండెపోటు, గుండె ఆగిపోవడం వంటి కేసులను మనం ఎక్కువగా చూస్తున్నాం. కార్డియాక్ అరెస్ట్ అనేది ఒక వ్యక్తి యొక్క గుండె అకస్మాత్తుగా పనిచేయకుండా లేదా పల్స్ కొట్టుకోవడం ఆగిపోయే పరిస్థితి.

ఈ పరిస్థితిలో, వెంటనే చికిత్స చేయకపోతే ఒక వ్యక్తి చనిపోయే అవకాశాలు ఎక్కువ.

గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ రెండూ ఒకటే అని ప్రజలు కొన్నిసార్లు అనుకుంటారు. అయితే గుండెపోటుకు, సెడన్ గా గుండె ఆగిపోవడానికి చాలా తేడా ఉందని వైద్యులు చెబుతున్నారు. కార్డియాక్ అరెస్ట్ మరియు గుండెపోటు రెండు వేర్వేరు విషయాలు. ఇటీవల భారతదేశంలో హఠాత్తుగా గుండె ఆగిపోయే కేసులు పెరుగుతున్నాయి. కానీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, కార్డియాక్ అరెస్ట్ గురించి ప్రజలకు పెద్దగా తెలియకపోవడమే.. ఈ కార్డియాక్ అటాక్ లక్షణాలు పురుషులు మరియు స్త్రీలలో ఒకేలా ఉండవు. కార్డియాక్ అరెస్ట్‌తో బాధపడే కొంతమందిలో, లక్షణాలు 24 గంటలకు ముందు నుండే కనిపించడం ప్రారంభిస్తాయి. ర్డియాక్ అటాక్ వచ్చిన వెంటనే 5 నిమిషాల్లో కనుక చేయగలిగే చికిత్స గురించి అవగాహన లేకుండా ఆలస్యం చేయడం వల్ల వ్యక్తి ప్రాణానికి ప్రమాదం. ఆసుపత్రికి తరలించేలోపే రోగి మృతి చెందుతాడు. అటువంటి పరిస్థితిలో, గుండెపోటు మరియు కార్డియాక్ అరెస్ట్ మధ్య తేడాను తెలుసుకోవడం మరియు ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లో కేవలం 5 నిమిషాల్లో రోగి జీవితాన్ని ఎలా రక్షించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండెపోటు మరియు



కార్డియాక్ అరెస్ట్ మధ్య వ్యత్యాసం


కరోనరీ ధమనులలో అడ్డంకులు ఏర్పడినప్పుడు గుండెపోటు వస్తుంది. అటువంటి స్థితిలో రక్తం గుండె కండరాలకు చేరదు. మన గుండె ఒక కండరం, కాబట్టి అది పనిచేయడానిలఆక్సిజన్‌తో కూడిన రక్తం అవసరం. కరోనరీ ధమనులలో అడ్డంకులు ఏర్పడితే, అది గుండెపోటుకు దారితీస్తుంది. కరోనరీ ధమనులను సకాలంలో తెరవడం వల్ల గుండెపోటు నుండి రోగిని రక్షించవచ్చు. దీని కోసం రోగికి 45 నిమిషాల సమయం ఉంటుంది. కానీ కార్డియాక్ అరెస్ట్‌లో, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోతుంది. కార్డియాక్ అరెస్ట్‌లో జీవించడానికి రోగికి 5 నిమిషాల సమయం ఉంటుంది. చాలా ఆలస్యం అయితే, డాక్టర్ కూడా రోగిని రక్షించలేరు.

స్త్రీలు మరియు పురుషులలో ఇది భిన్నంగా ఉంటుంది

అధ్యయనం ప్రకారం, కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు పురుషులు మరియు స్త్రీలలో భిన్నంగా ఉంటాయి. కార్డియాక్ అరెస్ట్ అనేది గుండెకు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిగా పరిగణించబడుతుంది, దీని కారణంగా చాలా మంది చికిత్స పొందేలోపు మరణిస్తారు. పరిశోధన ప్రకారం, మహిళలు మరియు పురుషులు గుండె ఆగిపోవడానికి ఒక రోజు ముందు కొన్ని లక్షణాలను కలిగి ఉంటారు.

కార్డియాక్ అరెస్ట్ యొక్క లక్షణాలు ఏమిటి?

అకస్మాత్తుగా మూర్ఛపోతారు, 20-30 సెకన్ల పాటు స్పృహలోకి రాకపోవడాన్ని కార్డియాక్ అరెస్ట్ అంటారు కార్డియాక్ అరెస్ట్‌లో హృదయ స్పందన రేటు 300-400 వరకు పెరుగుతుంది.



## శరీరంలోని ఈ భాగాలన్నింటిలో నొప్పిగా అనిపిస్తే నిర్లక్ష్యం చేయకండి...

యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలో ఒక రకమైన చెడు ఉత్పత్తి. ఇది ప్యూరిన్స్ అనే ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడం ద్వారా శరీరంలో ఉత్పత్తి అవుతుంది.సాధారణంగా, కిడ్నీలు యూరిక్ యాసిడ్‌ను ఫిల్టర్ చేసి శరీరం నుండి తొలగిస్తుంది, కానీ కిడ్నీలు అలా చేయలేనప్పుడు, అది రక్తంలోకి ప్రవేశిస్తుంది. మరోవైపు, యూరిక్ యాసిడ్ పెరుగుదల కారణంగా, శరీరం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది.దీనివల్ల ఊబకాయం, ఎముకల్లో వాపు, నడకలో నొప్పి వంటి అనేక సమస్యలు వస్తాయి. ఇది కాకుండా, యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల, శరీరంలోని చాలా భాగాలలో నొప్పి ఉంటుంది, యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు, శరీరంలోని ఏ భాగాలు నొప్పిని కలిగిస్తాయి, మీరు పొరపాటున కూడా దానిని విస్మరించకూడదు. యూరిక్ యాసిడ్ పెరుగుదల కారణంగా, శరీరంలోని ఈ భాగాలలో తీవ్రమైన నొప్పి ఉంటుంది. యూరిక్ యాసిడ్ సమస్యను సకాలంలో గుర్తించకపోతే, అది తీవ్రమైన సమస్యగా మారుతుంది.చీలమండలు మరియు మోకాలి నొప్పి వాపురిక్ యాసిడ్ పరిమాణం పెరిగినప్పుడు గౌట్ సమస్య మొదలవుతుంది. ఎవరైనా గౌట్ కలిగి ఉంటే, చీలమండలు కూడా ఈ సూచనను ఇస్తాయి. గౌట్‌లో, పాదం స్పర్శకుగుచ్చుతున్నట్లు అనిపిస్తుంది మరియు తీవ్రమైన నొప్పి కూడా ఉంటుంది.యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, అవి మొదట మోకాళ్లపై కనిపిస్తాయి. అలాంటి వారికి మెట్లు ఎక్కడం కష్టం.

జనవాహిణి

గురువారం 14-9 -2023



# అట్లీ నెక్స్ట్ హీరో ఎవరు?

దర్శకుడు అట్లీ బాలీవుడ్‌లో సూపర్ సక్సెస్ అయ్యాడు. బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నటించిన 'జవాన్' ప్రపంచవ్యాప్తంగా 500 కోట్లు దాటింది.ఈ సినిమా సక్సెస్ ఫుల్ గా కొనసాగుతుండగానే అట్లీ తదుపరి సినిమా గురించి చర్చ మొదలైంది. నటుడు ఆయుష్మాన్ ఖురానాతో అట్లీ జతకట్టనున్నాడని వార్తలు గుప్పుమంటున్నాయి. తాజాగా ఆయుష్మాన్ ఖురానా మీడియా వేదికగా మాట్లాడుతూ.. డిఫరెంట్ సినిమాలు చేయాలనుకుంటున్నాను అని ఆయుష్మాన్ అన్నారు. సౌత్ ఇండియా సినిమాలు రీమేక్ అవుతుంటాయి. అట్లీ లేదా ఫహద్‌తో సినిమా చేయాలనుకుంటున్నాను అని ఆయుష్మాన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయుష్మాన్ ఈ స్టేట్మెంట్ బాలీవుడ్ లో చర్చకు దారి తీసింది. అట్లీ లాంటి దర్శకుడు కథ చెప్తే ఆయుష్మాన్ రిజెక్ట్ చేసే అవకాశముండదు. సో మొత్తానికి ఈ కాంబో మరో సెన్సేషన్‌కాబోతుందంటున్నారు సినిమా క్రిటిక్స్. అట్లీ దర్శకత్వంలో వచ్చిన జవాన్ కమర్షియల్ యాంగిల్ లో రికార్డుల మోత మోగిస్తుంది. కింగ్ ఖాన్ నటన సినిమాకే హైలెట్ అంటున్నారు. దీపికా పడుకునేతో పోరాట సన్నివేశాలు, నయనతారతో రొమాన్స్ సీన్స్ అద్భుతంగా కుదిరాయి. ప్రస్తుతం అట్లీ సినిమా విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నాడు. త్వరలోనే ఆయన తదుపరి చిత్రం గురించి క్లారిటీ ఇవ్వనున్నాడు.



38%ఐ

# వారిపై షాకింగ్ కామెంట్స్ చేసిన గోవా బ్యూటీ....!!

ఆకట్టుకోకపోవడంతో ఈ భామకు అవకాశాలు రాలేదు. ఈ భామ ఈ మధ్య కాస్త లావు పెరగడంతో ఈ భామకు

హీరోయిన్గా మారిపోయారు.ఆ సినిమా తరువాత

%గోవా బ్యూటీఇలియానారామ్ పోతినేని హీరో గా నటించిన దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఆ సినిమాతో మంచి సక్సెస్ అందుకున్న ఇలియానా ఆ తరువాత పూరి జగన్నాథ్ దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా నటించిన పోకిరి సినిమాలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బస్టర్ విజయం అందుకుంది. ఆ సినిమాతో ఇలియానా ఒక్కసారిగా స్టార్ ఇలియానా వరుసగా తెలుగు మరియు తమిళ చిత్రాలలో అవకాశాలు అందుకొని సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా ఎంతో మంచి పేరు సంపాదించుకుంది. ఈ విధంగా దక్షిణాది సినీ ఇండస్ట్రీలో అగ్రతారగా ఓ వెలుగు వెలిగిన ఇలియానా కెరీర్ పీక్స్ లో వున్న సమయంలోనే బాలీవుడ్ ఇండస్ట్రీకి వెళ్ళింది.అక్కడ పలు సినిమాలలో నటించింది.. అయితే అక్కడ ఈమె చేసిన సినిమాలు అంతగా ఆవకాశాలు అడుగంటాయి.ఇలా కెరియర్ పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇలియానా సోషల్ మీడియా లో పెద్ద ఎత్తున గ్లామర్ షో చేస్తూ రచ్చ చేస్తుంది.ఆ మధ్య తాను ప్రెగ్నెంట్ అనే బాంబు పేల్చి అందరికీ షా

ఇచ్చారు. ఇలియానా పెళ్లి చేసుకుందా లేదా అన్న విషయాన్ని ఇప్పటికే రహస్యంగానే ఉంచారు.



# హైవే పై రెచ్చిపోయిన నభా నటేష్...!!

యంగ్ బ్యూటీ నభా నటేశ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.కన్నడ చిత్రం తో నటి గా సినీ ఇండస్ట్రీ కి పరిచయం అయిన నభా నటేశ్ 'నన్ను దోచుకుందువటే' చిత్రం తో టాలీవుడ్ లో కి ఎంట్రీ ఇచ్చింది.అప్పటి నుంచి వరుస చిత్రాల్లో నటిస్తూ వస్తోంది. తెలుగు లో ఈ భామ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించింది.ఉస్తాద్ రామ్ పోతినేని సరసన నటించిన 'ఇస్మార్ట్ శంకర్'తో నే నభా నటేష్ మంచి క్రేజ్ ను దక్కించుకుంది.ఇస్మార్ట్ శంకర్సినిమా తో వచ్చిన ఫేమ్ ను నభా బాగా వినియోగించుకునే ప్రయత్నం చేసింది.ఇస్మార్ట్ శంకర్సినిమా తరువాత నభా నటేష్ 'డిస్కో రాజా', 'సోలో బ్రతుకే సో బెటర్', 'అల్లుడు అదుర్స్', 'మ్యాస్ట్రో' వంటి చిత్రాల్లో నటించింది.కానీ ఆమె చేసిన ఆ సినిమాల ఫలితాలు ఆశించిన మేర లేకపోవడం తో ఈ భామకు సినిమా ఆఫర్స్ తగ్గాయి.నభా నటేశ్ ప్రస్తుతం సినిమాల పరంగా ఎలాంటి జోరు చూపించడం లేదు. కానీ సోషల్ మీడియా లో మాత్రం నయా లుక్స్ లో మెరుస్తూ తెగ అట్రాక్ట్ చేస్తోంది. వరుస ఫొటోషూట్ల తో అదరగొడుతోంది.సోషల్ మీడియా లో నభా నిత్యం యాక్టివ్ గానే కనిపిస్తోంది. వరుసగా ఫొటోషూట్లు చేస్తూ సరికొత్త లుక్ లో మై మరిపిస్తోంది. అదిరిపోయే అవుట్ ఫిట్ల లో రెచ్చగొడుతుంది..అదిరిపోయే హాట్ ఫొటోషూట్ల తో నెట్టింట రచ్చరచ్చ చేస్తుంది.తాజాగా అవుట్ డోర్ షూట్ తో అట్రాక్ట్ చేసింది నభా.టూర్ కు వెళ్తున్న ఈ బ్యూటీ.. మధ్యలో నడిరోడ్డుపైనే ఆగి ఫొటోషూట్ ను చేసింది.



# సారీ చెప్తోన్న అనన్య.. సిల్వర్ చీరలో రకుల్.. బుట్టబొమ్మ వెరైటీ స్టైల్..

నిత్యం లేటేస్ట్ ఫోటోస్, వీడియోస్ షేర్ చేస్తూ ఫాలోవర్లతో టచ్?లో ఉంటున్నారు స్టార్ హీరోహీరోయిన్స్. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ సినీతారలు బుధవారం నెట్టింట పోస్ట్ చేసిన పోస్టుల గురించి తెలుసుకుందాం.

సిల్వర్ చీరలో మెరిసిపోయింది రకుల్ ప్రీత్ సింగ్. మనం ఏదైనా చేస్తేనే జీవితం మెరుస్తుందంటూ రాసుకొచ్చింది. అలాగే తెల్ల చీరలో మరింత అందంగా కనిపించింది మేజర్ బ్యూటీ సాయి మంజ్రేకర్. మరోవైపు వెరైటీ స్టైల్ డ్రెస్ లో స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది పూజా. ఓవైపు అందాల ముద్దుగుమ్మ మౌనీరాయ్ చీరకట్టులో మంత్రముగ్దులను చేస్తుండగా.. లైగర్ బ్యూటీ సారీ చెప్పేస్తోంది. నేను మాత్రం సెలక్ట్ చేసుకోలేదంటూ క్రీమ్ లెహంగాలో గ్లామర్ ఫోటోషూట్ షేర్ చేసింది. అలాగే మన తారల సోషల్ మీడియా పోస్టులపై ఓ లుక్కెయ్యండి.

# ఆకట్టుకుంటున్న కోట బొమ్మాళి పాట




మలయాళంలో విజయవంతమైన 'నాయాట్టు' చిత్రం తెలుగులో 'కోట బొమ్మాళి' పేరుతో రీమేక్ అవుతున్నది. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్‌కుమార్, రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తేజ మార్ని దర్శకుడు. బన్నీ వాసు, విద్య కొప్పినీడి నిర్మాతలు. ఈ సినిమాలోని శ్రీకాకుళం జానపద శైలిలో సాగిన 'లింగి లింగి లింగిడి' అనే తొలి గీతాన్ని సోమవారం విడుదల చేశారు. రేలారే ఫేమ్ పి.రఘు సాహిత్యాన్ని అందించడంతో పాటు ఆలపించారు. రాహుల్ విజయ్, శివాని నృత్యం ఈ పాటకు ప్రధానాకర్షణగా నిలిచింది.



# దేవర మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్న ఎన్టీయార్...

ప్రస్తుతం కొరటాల శి జూనియర్ ఎన్టీఆర్ తో దేవర అనే సినిమా చేస్తున్న విషయం మనకు తెలిసిందే... ఇక ఈ సినిమా మీద ఇండస్ట్రీలో ఉన్న చాలామంది కి మంచి అభిప్రాయం ఉంది అందుకే ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిమీద సగటు అభిమానితో పాటు ఇండస్ట్రీలో ఉన్న చాలామంది ఎదురుచూస్తున్నారనే చెప్పాలి.ఈ సినిమా సక్సెస్ అవడం కొరటాల శివకు ఎంత ముఖ్యమో జూనియర్ ఎన్టీఆర్ కూడా అంతే ముఖ్యం అయితే ఈ సినిమా పక్క హిట్ అవుతుంది అని ఇప్పటికే కొరటాల శివ చాలామంది దగ్గర చెప్తున్నట్టు గా తెలుస్తుంది.ఎన్టీఆర్ పాన్ ఇండియా హీరోగా చేసిన ఆర్ ఆర్ ఆర్ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది దాంతో ఆయన ఒకసారి గా పాన్ ఇండియా హీరోగా మంచి గుర్తింపు అయితే తెచ్చుకున్నాడు.అయితే ఆర్ఆర్ అర్ సినిమా అనేది రామ్ చరణ్, ఎన్టీఆర్ ఇద్దరు కలిపి చేశారు కాబట్టి అది మల్టీస్టారర్ సినిమా అవుతుంది ఇక ఆ సినిమా ఎంత కలెక్షన్స్ ని రాబట్టినా కూడా అది సోలో హిట్ మాత్రం అవ్వదు అంటే ఇప్పుడు ఎన్టీఆర్ ( %చీ=% )సోలోగా హిట్ కొట్టి తనని తాను ప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హాయ్ నాన్న' నుంచి ఇంట్రెస్టింగ్ వీడియో షేర్ చేసిన నాని.. 'మ్యూజిక్ జర్నీ స్టార్ట్' అంటూ..

దసరా తో ఈ ఏడాది బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకున్నారు నాని. శ్రీకాంత్ ఓదేల తెరకెక్కించిన ఈ బాక్సాఫీస్ వద్ద సెన్సెషన్ క్రియేట్ చేసింది. ఇక ఈ మూవీ తర్వాత నాని నటిస్తోన్న లేటేస్ట్ చిత్రం హాయ్ నాన్న.

నాని కెరీర్ లో 30వ గా వస్తోన్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకుర్ కథానాయికగా నటిస్తుండగా.. శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్?తో వస్తోన్న ఈ లో శ్రుతి హాసన్ కీలకపాత్ర పోషిస్తుంది. కొద్ది రోజులుగా ఈ మూవీ షూటింగ్ గోవాలో జరుగుతుంది. అయితే చాలా రోజులుగా ఈ నుంచి ఎలాంటి అప్డేట్ రాలేదు. గతంలో మూవీ టైటిల్ రిలీజ్ చేస్తూ మేకర్స్ షేర్ చేసిన గ్లింప్స్ ఆకట్టుకుంది. ఇక ఈ పై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది.

తాజాగా ఈ మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేయబోతున్నట్లు తెలియజేస్తూ ఓ వీడియో షేర్ చేశాడు నాని. ఈ మూవీలోని మొదటి పాటను రిలీజ్ చేస్తామని.. అప్పటివరకు ఎదురుచూస్తూ ఉండండి అంటూ రాసుకొచ్చారు. అందులో సాంగ్ లిరిక్స్, మ్యూజిక్ చూపించలేదు. అలాగే ఎప్పుడూ సాంగ్ రిలీజ్ చేస్తారనేది చెప్పలేదు. ప్రస్తుతం నాని షేర్ చేసిన వీడియో మాత్రం ఆసక్తిని పెంచేసింది.



## పార్థివదేహానికి నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్



హాలియా/నిడమానూరు మండలం, తుమ్మడం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి బ్రాహ్మాచారి అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు తుమ్మడం ఎంపీటీసీ పెదమాము యాదయ్య, చింతమళ్ళ మహేందర్,ఆర్య కొయ్యల,మద్దిమడుగు నాగయ్య, టీఆర్ఎస్ కోటి, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షణ ఉద్యోగులు వెంటనే పర్మినెంట్ చేయాలి



హత్నూర/సమగ్ర శిక్షణ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని 11వ రోజు వికలాంగులు నిరాహార దీక్ష చేయడం జరిగింది సుమారుగా 15 సంవత్సరాల నుండి సమగ్ర శిక్షణ ఉద్యోగులలో పనిచేస్తున్న ఉద్యోగులను వెంటనే ఎం టి ఎస్ స్కేలు అమలు చేసి రెగ్యులరైజ్ చేయాలని 11వ రోజు శాంతిపూర్వకంగా నిరసన తెలపడం జరిగింది సంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ పక్కన శాంతిపూర్వకంగా నిరసన తెలుపుతున్న ఎంఆర్సి ఉద్యోగులు సిఆర్పి ఉద్యోగులు కేజీబీవీ ఉద్యోగులు పార్ట్ టైం ఇన్స్ట్రక్చర్స్ ఉద్యోగులు మెసెంజర్ ఉద్యోగులు నిరసన తెలుపుతూ వెంటనే మాకు 12 నెలల జీతం అమలు చేసి ఉద్యోగం భద్ర భద్రత కల్పించాలని 11వ రోజు నిరసన తెలపడం జరిగింది సమగ్ర శిక్షణ ఉద్యోగులకు వివిధ ఉద్యోగ సంఘాలు సంఘీభావం తెలుపుతున్నాయి.

## జోగిపేటలో గొర్రెల పంపిణీ



జోగిపేట: :సెప్టెంబర్ 13: సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పరిధిలోని జోగిపేటలో శాసనసభ్యులు క్రాంతి కిరణ్ ఆదేశానుసారం అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ జి. మల్లయ్య ఆధ్వర్యంలో గొర్రె పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చేశారు. స్థానిక గొల్ల కురుమలకు 12 కుటుంబాల వారికి లక్ష 75 వేల విలువైన గొర్రెలు ఒక్కొక్కరికి 21 గొర్రెల చొప్పున పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ చైర్మన్ జి. మల్లయ్య తెలిపారు.

## ఆత్మకూర్ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక



13-09-2023 ఆత్మకూర్(యం) మండలంలో
టీయూడబ్ల్యూజే హెచ్ 143 అనుబంధ యూనియన్ మండల నూతన ప్రెస్ క్లబ్ బుధవారం మండల కేంద్రంలోని జెఎఎస్ గార్డెన్ లో యూనియన్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి నగేష్ జిల్లా నాయకులు రేగోటి పాండురంగం అధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా పెండం సత్యపాల్, ప్రధాన కార్యదర్శి గా మల్లం నవీన్ గౌడ్ గౌరవ అధ్యక్షులు గా లోడి భాస్కర్ మచ్చ రమేష్ ఉపాధ్యక్షులు గా దండు ప్రసన్న తవిటి అరుణ సహాయ కార్యదర్శులుగా గుర్రం మల్లేష్ మేడి శ్రీనివాస్ కోశాధికారి కాడిగల వెంకటేష్ కార్యవర్గ సభ్యులుగా చెరుకు మల్లేష్ గాడిపెల్లి ఉదయ్ కుమార్ గడ్డం సతీష్ గడ్డం నాగరాజు రాచమల్ల రాజు మేడి స్వామి షేక్ అజీజ్ పెండెం పురుషోత్తం యాట ప్రవీణ్ నోముల రవీందర్ రెడ్డి గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె



చేవెళ్ల డివిజన్ 13 సెప్టెంబర్
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని సమ్మె విరమణ కు కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు ఉమా, స్వప్న, ప్రవీణ, సరస్వతి, కవిత, పద్మారాణి రాధా , వరలక్ష్మి, మంగమ్మ, నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్లు, మినీ టీచర్లు, ఆయమ్మలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయం హాలియా వారి ఆధ్వర్యంలో వెల్మగూడెం గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం



హాలీయ/
హాలీయా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరమును నిర్వహించినారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు యాదవ్ గారు హాజరై ప్రారంభించినారు. చైర్మన్ గారు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పశు గణనాభివృద్ధి సంస్థ ద్వారా(%ూ×%) కృత్రిమ గర్భధారణ చేయించినట్లయితే మేలు జాతి దూడలు పుట్టి మంచి జాతి అభివృద్ధి చెందుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి %జూ ణూణూ% నల్గొండ, గ్రామ సర్పంచ్ రావుల శ్రీను, మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య ,పశువైద్య సిబ్బంది డాక్టర్ చంద్ర బాబు, బాలరాజు యాదవ్ నడ్డి, మార్కెట్ కమిటీ గౌరవ సభ్యులు సురభి రాంబాబు ,పొదిళ్ల శ్రీనివాస్ ,పోశం శ్రీనివాస్, మార్కెట్ కమిటి కార్యదర్శి %జీ%.వెంకటరెడ్డి, ఈగల నరసింహ గ్రేడ్-3 కార్యదర్శి,సూపర్వైజర్ అబ్దుల్ ఖలీల్, పశు వైద్య సిబ్బంది శ్రీనాథ్, కొట్టే రామలింగయ్య ,రావుల ముత్యాలు మదర్ డైరీ చైర్మన్ మరియు గ్రామ రైతులు,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలి



బిరెవిన్యూ డివిజన్ సాధన సమితి రాయల్ పోస్ట్ న్యూస్ నాంపల్లి సెప్టెంబర్ 13... మండల కేంద్రంలోని మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాంపల్లి మండల రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు ఇప్పటికైనా. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ తక్షణమే ప్రకటించాలని

అధికార ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధి ఉంటే నాంపల్లి మండలం రెవెన్యూ డివిజన్ గురించి మాట్లాడాలని రేపటినుండి. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే నిరాహార దీక్షలకు మద్దతుగా కూర్చుని వాళ్ల అభిప్రాయాన్ని తెలుపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం గుమ్మడి రవీందర్ రెడ్డి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బుష్పాక నరసింహ. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పన్నాల మల్లయ్య పేరుమల్ల రాజు జి యాదగిరి ఎం శివ గౌడ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు



సంస్థాన్ నారాయణపురం న్యూస్ మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద వంద మంది కార్యకర్తలతో అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికట్టు సత్యం గోదా శ్రీరాములు నిర్వహించిన బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలంగాణ సాయుధ పోరాటం సాగించిన ఘనత కమ్యూనిస్టు పార్టీలకే దక్కిందని అన్నారు స్వార్ధ పూరిత రాజకీయాల కోసం వ్యక్తిత్వ రాజకీయాల కోసం తెలంగాణను నిర్మిణీయం చేసే కార్యక్రమంలో బిజెపి ప్రభుత్వం అనునిత్యం ప్రయత్నిస్తుందని అన్నారు రాష్ట్రంలో తెలంగాణ అమరవీరుల స్మార్క్ సభను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలోని పోడు భూములు సాగు చేయాలని సంకల్పంతో నిర్వహించిన పోరాటాల గణితమే నేడు దక్కిందని వాపోయారు భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన పోరాటాల ఫలితంగా స్వేచ్ఛ స్వాతంత్రం దారిద్రరేఖ దిగకుండా అట్టడుగు ప్రజలకు అన్నారు రాష్ట్రంలో కేవలం హిందూ ముస్లిం మధ్యనే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు న్యాయపోరాటం తెలంగాణ సాయుధ పోరాటం మని గుర్తించారు ఇట్టి కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ స భాస్కర్ చిలువేరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఉత్తమ సర్పంచిగా ఎన్నికైన సికిలేమెట్ల శ్రీహరి




సంస్థాన్ నారాయణపురం న్యూస్ ఆర్బి రాములు ... మండలంలోని సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ షకీలా మెట్ల శ్రీహరి జిల్లా కలెక్టర్ ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా సర్పంచ్ని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవీను గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని అభినందించారు

## సర్వేక్షణ్ గ్రామీణ 2023 ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాన్ని అందుకున్న ఆత్మకూర్ (యం)




13-09-2023 ఆత్మకూర్ (యం) గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులు, పారిశుధ్యం పని తీరు పై నిర్వహించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ - 2023 జాతీయ సర్వేలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 గ్రామాలను ఉత్తమ గ్రామ పంచాయతీలు ఎంపిక కాగా అందులో ఆత్మకూరు మండల కేంద్రం ఆత్మకూరు గ్రామ పంచాయతీ ఎంపిక కాగా నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గౌరవ ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు కలెక్టర్ శ్రీ వినయ్ కృష్ణా రెడ్డి ,డిఆర్డీవో నాగి రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణా రెడ్డి, డిఎల్పీఓ యాదగిరి , డీపీఓ సునంద , ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ , ఎంపిడిఓ బి యాదగిరి, ఎంపీఓ పద్మావతి , చేతుల మీదుగా జాతీయ స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 ఉత్తమ గ్రామ పంచాయతీ పురస్కారాన్ని అందుకున్న ఆత్మకూరు గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు పంచాయతీ కార్యదర్శి ఆనంద్ కుమార్ .

## గౌడ సంఘం నూతన బిల్డిగ్ నిర్మాణానికి భూమి పూజ



3-09-2023 ఆత్మకూర్ (యం) మండలంలోని తుక్కాపురం గ్రామంలో నూతన గౌడ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చెరుకు మల్లేష్, ఉపాధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల బాల నరసయ్య, గౌడ సంఘం సభ్యులు పాపయ్య, సోమయ్య, నరేష్ ,పొనగాని సతీష్ ,గిరిబాబు, వెంకటేష్, కృష్ణమూర్తి , దేవేంద్ర,మొదలగున వారు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనండి

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అవగాహన అవకాశం జానంపేట జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ రమణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక మండలంలోని జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 15,16 వ తేదీన మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ తెలియజేశారు.ఆమె బుధవారం జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాట్లాడారు .ఈ జిల్లాస్థాయి క్రీడల ప్రారంభోత్సవానికి ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు హాజరవుతారని తెలిపారు.మండల స్థాయి క్రీడల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు పోలేబోయిన అనిల్ కుమార్, ఉపాధ్యాయులు కన్నయ్య, రమేష్ బాబు, రామారావు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రెడ్డి సభ్యులందరి తీర్మానం



దోమకొండ సెప్టెంబర్ 13 జనవాహిణి :- కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో బుధవారం రోజు రెడ్డి రైతు సంఘం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సాధారణ ఎన్నికల సందర్భంగా అప్పటి టిఆర్ఎస్ మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు కానీ ఇప్పటివరకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు ఇప్పటికైనా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద రెడ్డి లను ఆదుకోవాలని అన్నారు దోమకొండ గ్రామ రెడ్డి సంఘ సభ్యులందరూ కలసి ఏకగ్రీవ తీర్మానం చేయడమైనది కాబట్టి పేద రెడ్డిల కొరకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు విన్నవించుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక కోర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పన్యాల రామ్మోహన్ రెడ్డి రెడ్డి అధ్యక్షుడు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి కార్యదర్శి సభ్యులు శంకర్ రెడ్డి నర్సారెడ్డి రామ్ రెడ్డి బాలచంద్ర రెడ్డి లక్ష్మారెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంల దీక్షకు సంఘీభావం

- మణుగూరులో ములుగు ఎమ్మెల్యే సీతక్క పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ముత్యాలమ్మ, పోచమ్మ ,ఎల్లమ్మ లకు బోనాలు సమర్పించారు.మణుగూరు లో సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న దీక్షలకు ఆమె సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియా తో ఆమె మాట్లాడూతూ తెలంగాణలో మహిళాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని , పావలా వడ్డీలు, 500లకే వంట గ్యాస్, లభించాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, అగన్వాడీ సమస్యలు వెంటనే ఈ ప్రభుత్వం పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# కార్మిక మౌలిక వసతులకు యాజమాన్యం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్త చేస్తున్న కొండాపురం భూగర్భ గని కార్మికులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- నిర్దేశించిన ఉత్పత్తి ,ఉత్పాదకత లక్ష్యాలకు చేరువ అవుతూ లాభాల దిశగా ప్రయాణిస్తున్న కొండాపురం కంటిన్యూయస్ మైనర్ ప్రాజెక్ట్ నందు కార్మికులకు అవసరమైన మౌలిక వసతుల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఏరియా టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి. ప్రభాకర రావు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ను కోరిన దృష్ట్యా కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కొండాపురం భూగర్భ గని నందు కార్మిక సౌకర్యాల కల్పనకు సుమారు 07 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం అభినందనీయమైన అంశం అని నిధులు మంజూరు చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్కి, తోడ్పాటు అందించిన ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి.ప్రభాకర రావు కి గని ఫిట్ సెక్రటరి నాగెల్లి కృతజ్ఞతలు తెలిపారు.కార్మికులకు అవసరమైన రెస్ట్ షెల్టర్, పూర్తి స్థాయిలో క్యాంటీన్ నిర్మాణం, సూపర్ వైజర్స్ కు టాయిలెట్స్ నిర్మాణం, మైన్ ప్రాంగణం వైట్ వాష్ లాంటి పనులకు నిధులు మంజూరు కావడంతో కార్మికులు అనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రాజెక్ట్ ఆఫీసర్ గా వీర భద్రం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇచ్చే సలహాలు సూచనలు తుచా తప్పకుండా పాటిస్తూ నిర్దిష్టమైన ప్రణాళికతో అధికారులను,

కార్మికులను సమన్వయ పరచి చేసి ఉత్పత్తి , ఉత్పాదకత ప్రక్రియ వైపు దృష్టి సారిస్తూ కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాల కొరకు నిధులు రాబట్టడం లో వీర భద్రం కృషి అభినందనీయమని గనిటి బి జి కె యస్ వర్క్స్ మెన్ కమిటి సభ్యులు,కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ పాండు రంగయ్య,, అర్ శ్రీనివాస్, కృష్ణ, జహీర్, ప్రేమ్, పవన్, రాజేశ్, రమేశ్, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, భాస్కర రావు,సర్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల సమస్యల పరిష్కారమే మాలక్ష్యం

టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్ పర్సన్ వేణుగోపాలాచారి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఫోరం ప్రతినిధులు అన్నారు.బుధవారం నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక మండల పరిధి లోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల 33/11 కేవీ సబ్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్ పర్సన్ వేణుగోపాలాచారి హాజరై వినియోగదారుల సమస్యలు స్వీకరించారు.ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల సమావేశానికి వివిధ గ్రామాల నుంచి రైతులు హాజరై సమస్యలపై వినతిపత్రాలు అందించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ వేణుగోపాల చారి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో విద్యుత్ మీటర్లలో లోపాలకు సంబంధించిన విషయాలు, విద్యుత్ బిల్లుల లోపాలు సరిచేసుట ఓల్టేజ్ లో, హెచ్చుతగ్గులు, యజమాని పేరు మార్పు వంటి అంశాలు, లోడ్ వివాదాలు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, ట్రాన్స్ఫార్మర్ల వివాదాలు, ఫోను లైన్ల వివాదాలు, ఇతర విద్యుత్ సౌర్యాలకు సంబంధించిన సమస్యలు, విద్యుత్ సరఫరా నిలిపివేత వంటి పలు అంశాలపై చర్చించారు. అమరారం, జగ్గారం, పాండురంగాపురం, పొట్లపల్లి, బోటిగూడెం సర్పంచులు అవగాహన సదస్సులో తమ గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలియజేశారు. విద్యుత్ ఎస్టిమేషన్ ప్రకారం లైన్లు మంజూరు చేయబడతాయని ఈ ఫోరంలో అధికారులు తెలియజేశారు. ఫిర్యాదులు స్వీకరించి రసీదులు అందజేశారు. వినియోగదారుల సమస్యలు నిర్దేశించిన సమయంలో విద్యుత్ పంపిణీ సంస్థ, అధికారులు పరిష్కరించలేకపోయినప్పుడు ఫోరమ్ దృష్టికి తగిన ఆధారాలతో లిఖితపూర్వకంగా తెలియజేస్తే సమస్య పరిష్కారంతోపాటు సేవల అమలులో జాబియానికి పరిహార రుసుము కూడా వినియోగదారుడికి చెల్లిస్తారని గ్రామస్తులకు ఈ వేదికలో అవగాహన కల్పించారు.

ఎంతటి అధికారి అయినా ఫోరం ముందు సమానమేనన్నారు. వి ద్యుత్ మీటరు, కేటగిరీలో మార్పు, ఓవర్లోడ్ సమస్యలపై అధికారులు స్పందించకుంటే తమకు 9440811299, 8333923840,9491307004 కు ఫోన్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ సిజిఆర్ఎఫ్ తిరుమల రావు, ఫైనాన్స్ సిజిఆర్ఎఫ్ చరన్ దాస్,

ఇండిపెండెంట్ నెంబర్ సిజిఆర్ఎఫ్ నరేందర్, ఏడిఈ జీవన్ కుమార్,ఈ బయ్యారం ఏఈ కావ్య, కరకగూడెం ఏఈ నరేందర్ రెడ్డి, మణుగూరు ఏఈ వేణు గోపాల్., అశ్వాపురం ఏఈ శ్రీనివాస్, భద్రాచలం కమర్షియల్ ఏఈ జ్యోతి, మణుగూరు సబ్ డివిజన్ సబ్ ఇంజనీర్లు, ఫోర్ మెన్లు లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు, విద్యుత్ శాఖ సిబ్బంది, ఈ ఆర్ ఓ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బందికి మద్దత్తు తెలిపిన బియస్పి నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మొరంపల్లి బంజారలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న 3వ రోజు రిలే నిరహార దీక్షకు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ బియస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల ప్రకారం మద్దత్తు తెలిపిన బియస్పి నాయకులు వారి న్యాయమైన కోరికలను నెరవేర్చాలని కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇ ఎస్ ఐ వంటి మౌలిక సదుపాయాలను కలిపించాలి అని ప్రభుత్వని డిమాండు చేసారు ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక ఒక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడదని తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకి అన్యాయం జరిగిందని బిఎస్పి నాయకులు చెప్పడం జరిగింది.బిఎస్పి పార్టీ అధికారంలోకొస్తే కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తారని కనీస వేతనం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఇంచార్జ్ నల్లగట్ల రఘు జిల్లా ఉపాధ్యక్షులు కే వి రమణ జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ కేసుపాక కృష్ణ జిల్లా ఇ సి మెంబెర్ పాక వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గ ఇంచార్జి అల్లం కోటి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మోహన్ ఉపాధ్యక్షులు జబ్బ కృష్ణ ప్రచార కార్యదర్శి పీక మల్లేష్ ఎస్ కె సలీం కంచర్ల నవీన్ అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాయం ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరికలు

- పలు కుటుంబాలు పార్టీలో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గం మణుగూరులోని రాజుపేట గ్రామానికి చెందిన పలు కుటుంబాలు పాయం క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టబోయే వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్స్ కి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు కుటుంబాలు, కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ వీరంకి వెంకట్రావు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- మణుగూరు మండల కేంద్రంలోని టేకుచెట్ల బజార్ రాజీవ్ గాంధీ నగర్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లను ఆలయ కమిటీ వారు బ్యాండు మేళంతో ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, పాతురి వెంకన్న, కటుకురి శ్రీనివాసరావు, ఎస్ కె మైబూబ్ పాష, కోడి అశోక్, కారం నాగేంద్రబాబు, పొనగంటి రవి,తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజు గడప గడపకు పాదయాత్ర

- కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు పాదయాత్ర
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం
- నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది పాయమే!
- ఎదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి
- కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీ ఖజానాని
- సంపాదించుకున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపేది 2 నెలల్లోనే.
- మనసున్న మహానాయకుడికి ఘనస్వాగతం పలికిన మహిళలు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలోని బాపనకుంట, పాత మణుగూరు గాంధీబొమ్మ సెంటర్,మంగళకట్ట, శ్రీరామ్ నగర్ బస్తి ఏరియాలో 8వ రోజు గడప గడపకు పాదయాత్ర జనప్రభంజనంతో ఘనంగా సాగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బాపనకుంట మహిళలు హారతులతో స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు.ప్రతి పేదోడికి అండగా నిలేచే కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం గడప గడపకు పాదయాత్ర లో బాగాంగా ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే ప్రయోజనాలను ప్రజలకి వివరించారు.పేద ప్రజలకి మేలు జరిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పాయం అన్నారు!కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు 200000 రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని!5 లక్షల రూపాయలకి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తుంది!500 రూపాయలకి గ్యాస్ సిలిండర్ కావాలంటే!ఆరోగ్యశ్రీ ద్వారా 500000 ఐదు లక్షలు కావాలంటే!కుటుంబంలోని వృద్ధులు ఇద్దరు ఉంటే 5000ఐదు వేలు ఒక్కరైతే 4000 నాలుగు వేల రూపాయలు అందిస్తుందని! తెలిపారు. కాళేశ్వరంతో ప్రాజెక్టు నిధులతో కాసుల కుటుంబ మారినది కల్వకుంట్ల కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో ఎన్నో అక్రమాలను చేయడమే కాక అధికమొత్తంలో డబ్బును కల్వకుంట్ల కుటుంబం కూడాబెట్టుకుందని అన్నారు. ఇలాంటి ప్రజలకి కనీసం అందని పథకాలతో మాయమాటలు చెప్పే ప్రభుత్వం కావాలా పేదోడిని రాజుగా చూసే కాంగ్రెస్ పార్టీ కావాలో నిర్ణయించుకొని హస్తం పార్టీకి ఓటు వేసి పేదోడి కలలను సాకారం



చేసుకోవాలని అభివృద్ధి పేరుతో అక్రమాలను కేరాఫ్ అడ్రస్ గా మారిన బిఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబ పాలనని గద్దేదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచులు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, ఎస్కే బాజి,వీరంకి వెంకట్రావు గౌడ్, సామా శ్రీనివాసరెడ్డి, టీవీ సుబ్బరెడ్డి,



యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్, పాతురి వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్, పాల్వంచ రాములు, కురాం రవి, జర్పుల జగన్, రామిరెడ్డి, పుట్టి నారాయణ, పుట్టి రమణమ్మ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బరిలో ఉంటా...!

**యువకులపై పార్టీ ఫోకస్సర్వేల ఆధారంగానే టికెట్లుబిజెపిలో బీసీ నినాదం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పేరు నమోదు చేసుకున్న తాండూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్.**



తాండూరు జనవాహిణి ప్రతినిధి :- ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా తాండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తాండూరు నుండి దాదాపు 13 మంది తమ పేర్లను రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా తాండూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ రజనీకాంత్ కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉండేందుకు దరఖాస్తులు చేసుకున్నారు.గతంలో తాండూర్ లో బజరంగ్ దళ్ సంస్థ ద్వారా హిందుత్వవాదిగా ఉంటూ,హిందువులను ఐక్యం చేసేందుకు రజనీకాంత్ ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు.గత ఎన్నికల్లో బిజెపి పార్టీలో చేరి తాండూరు పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ గా రజనీకాంత్ సతీమణి పూజరజనీకాంత్ గెలుపొందారు.భారతీయ జనతా పార్టీలో చేసే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువకులను%అ% ప్రోత్సహిస్తూ పార్టీలో ప్రత్యేక గుర్తింపు పొంది తాండూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గా కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో తాండూరు ఎమ్మెల్యే బరిలో ఉండేందుకు రజనీకాంత్ తన పేరును ఎమ్మెల్యే జాబితాలో నమోదు చేసుకున్నారు.భారతీయ జనతా పార్టీ యువకులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్న నమ్మకంతోనే ఎమ్మెల్యే బరిలో ఉండేందుకు సిద్ధంగా ఉన్నట్లుగా రజనీకాంత్ పేర్కొన్నారు.రజనీకాంత్ కు పార్టీ అవకాశం కల్పిస్తే తాండూరు బిజెపిలో ఉత్సాహంతో యువకులందరు ఏకమై పార్టీని గెలిపించే దిశగా కృషి చేస్తారని పలువురు రాజకీయ నాయకులు కూడా ఆరోపిస్తున్నారు.తాండూరులో రజనీకాంత్ కు ఉన్న పట్టుదల పార్టీ బలోపేతానికి తోడ్పడుతుందని,భారతీయ జనతా పార్టీ రజనీకాంత్ కు అవకాశం ఇవ్వాలని యువకుల కూడా ఆకాంక్షిస్తున్నారు.భారతీయ జనతా పార్టీలో బీసీ నినాదం తెరపైకి రావడంతో రజనీకాంత్ కు అవకాశం ఉన్నట్లుగా చెప్పవచ్చు.పార్టీ ఆదేశాలను పాటిస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని యువకులకు పార్టీ అవకాశం కల్పించాలని రజనీకాంత్ కోరారు.

# ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారతపై అవగాహన సదస్సు

**జిల్లాలో 35 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నట్లు గుర్తింపు జిల్లా ట్రై ని కలెక్టర్ నారాయణ అమిత్**

వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 13 జనవాహిని ప్రతినిధి :-జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి, మరియు వికారాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో సుమారు 35 మంది ట్రాంజెండర్లు ఉన్నట్లు మా దృష్టికి రావడం జరిగిందని అన్నారు.సమాజంలో ట్రాంజెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు ఆరోగ్య సమస్యలు మా దృష్టికి రావడం జరిగిందని త్వరలో ట్రాన్స్ జెండర్ ల, స్థానికత ఆధారంగా వారికి ఆధార్ కార్డులు, ఓటర్ ఐడి కార్డులు, పెన్షన్లు, డబల్ బెడ్ రూములు మొదలైన సంక్షేమ ఫలాలు వీరికి వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలిత కుమారి మాట్లాడుతూ భారతీయ సమాజంలో టాన్స్ జెండర్లు (విషమ లింగీయులు లేదా లింగమార్పిడి చేసుకున్న వ్యక్తులు) ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, లింగ వివక్షకు గురవుతున్నారని అన్నారు. ట్రాన్స్ జెండర్లకు సమాజంలో సమాన అవకాశాలు, హక్కులు కల్పించడం లేదని, దీంతో ట్రాన్స్ జెండర్లు సమాజ బహిష్కరణకు గురవుతున్నారని, వీరి సమస్యల పరిష్కారానికి తమ శాఖ తరపున కృషి చేయడం జరుగుతుందని త్వరలోనే వారికి మహిళ, శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధులు, ట్రాంజెండర్స్ వ్యక్తుల సాధికారత శాఖ ద్వారా ట్రాన్స్ జెండర్ అందరికీ ఓటర్ ఐడి పైన అవగాహన కల్పించి ఎవరికైతే ఓటర్ ఐడి లేదో అటువంట వారి వివరాలు సేకరించి వారికి ఓటర్ ఐడి నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అన్నారు. ట్రాన్స్ జెండర్లకు నేషనల్ ఐడి లాగిన్ ఉంటుందని దానిలో వీరి డేటా ఎంట్రీ చేస్తామని తద్వారా వీరికి ట్రాన్స్ జెండర్ ఐడి వస్తుందని తెలిపారు. ట్రాన్స్ జెండర్లకు ఆధార్ గుర్తింపు కార్డు లేనట్లయితే ఆధార్ కార్డు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని, ట్రాన్స్ జెండర్లకు ముఖ్యంగా పెన్షన్స్ సౌకర్యము మరియు



సమాజంలో వారి కాళ్ళ మీద నిలబడే విధంగా కొంత మోతాదులో రుణ సదుపాయం వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ ఎం.వెంకటేష్,ఉమెన్ హబ్ ఎంపవర్మెంట్ మిషన్ కోఆర్డినేటర్ బలరాం వికారాబాద్ జిల్లాకు సంబంధించిన ట్రాంజెండర్లు హాజరైనారు.

# వైద్య కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్

**అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయండి**

**జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 12 జనవాహిణి ప్రతినిధి :- వైద్య కళాశాల విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ నెల 15న వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి చే వైద్య కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా కళాశాల పరిసర పరిసరాలను,సమావేశం నిర్వహించే ప్రాంతాలను వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా వేదిక ఏర్పాటుతోపాటు ఫర్నిచర్,త్రాగునీరు సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కళాశాల పరిసర ప్రాంతాల్లో వీధిలైట్లు వీధి దీపాలను అమర్చాలని సూచించారు.కళాశాలకు మిషన్ భగీరథ నీటిని అందించేలా అలాగే నీటి సౌకర్యానికి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఉండే వసతి గృహాల్లో విద్యుత్తు,బాత్రూంలు, టాయిలెట్స్, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల తాగునీరు అవసరాల కోసం ఆర్ఓ ప్లాంటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారుఈ పర్యటనలో కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మమాలిని, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డీఎస్సీడివో మల్లేశం, టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలపతిరావు, డిఇ లక్ష్మీనారాయణ,మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో టిడిపి నిరసన జ్వాల

**చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మనగూరు కేంద్రంగా నిరసన జోల వ్యక్తం చేసిన టిడిపి శ్రేణులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ పేరు మీద అక్రమ అరెస్టుకు నిరసనగా ఇన్చార్జి తాతా మాధవి లత ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం మణుగూరు కేంద్రంగా నిరసన ర్యాలీ

పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి వారి పైన స్కిల్ డెవలప్మెంట్ కేసు నమోదు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, అందుకే ఇలాంటి అక్రమ అరెస్టులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రతి ఒక్కరిని ఇబ్బందికి గురి చేస్తున్నారని, తక్షణమే చంద్రబాబుని అక్రమ అరెస్టుల కు నిరసనగా ఈరోజు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగిందని వైసీపీ ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వానికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజానీకం తరపున, తెలియజేస్తున్న రాబోయే ఎలక్షన్స్ లో మీకు, ప్రజలంతా మీకు గుణపాఠం చెప్తారని, తక్షణమే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని రిలీజ్ చేపియాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటు అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు



ములుగు జిల్లా అధ్యక్షులు వెంకన్న నాయకులు ప్రేమ్చంద్ వ్యాస్ హాజరైనారు. ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చందా మధు, బచ్చల భారతి, పసునూరి సీతమ్మ, చావా శ్రీదేవి, పురిటి విజయలక్ష్మి, కూచిపూడి బాబు ,పసునూరి కృష్ణ, చావా రామారావు, లోకేష్ ,మెదరమెట్ల శ్రీనివాసరావు, ధర్మరాజు శంకర్, నాగేశ్వరరావు, పుత్తూరు శీను, బాబురావు మొదలగు నియోజకవర్గ నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నిప్పులాంటిమనిషి అని జగన్ మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నిలువరించడానికి వేసిన ఎత్తుగడని వ్యవస్థలను తప్పుదోవ పట్టిస్తూ చంద్రబాబు మీద అవినీతి ముద్ర వేస్తే ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ విజయం తధ్యమని ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా వారు తెలిపారు.

# నారా లోకేష్ కు విశాఖ జిల్లా జనసేన నేతల సంఘీభావం



విశాఖపట్నం జనవాహిణి స్టాప్ రిపోర్టర్ :- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు విశాఖ జిల్లా జనసేన నేతలు సంఘీభావం తెలిపారు.జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్,చోడవరం ఇంచార్జ్ పి.ఎస్.ఎన్.రాజు,కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ బుధవారం రాజమహేంద్రవరంలో లోకేష్ ను కలిసి పరామర్శించారు.చంద్రబాబును తప్పుడు కేసులతోనే జైలుపాలు చేశారని మండిపడ్డారు.అక్రమ కేసులతో ప్రభుత్వం ప్రతిపక్షాలను ఇబ్బందులు పెడుతోందని అన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని మండిపడ్డారు. తనకు అండగా నిలుస్తున్న జనసేన నేతలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.వైసీపీని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు అంతా కలిసి పోరాడతామన్నారు.

## శుభానంద దేవి అమ్మవారి ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



పెద్దపల్లి మంథని నియోజకవర్గం జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ :– శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వరా స్వామి వారి అనుబంధ ఆలయం శుభానంద దేవి అమ్మవారి ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రియతమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు , ధర్మకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అధ్యక్షతన ఆయుష్మాన్ భవ కార్యక్రమం పాల్గొన్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



విశాఖపట్నం జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ :– అందరికీ ఆరోగ్యం' అన్న నినాదంతో ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల వైద్య ఆరోగ్యసేవలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు వీలుగా అంత్యోదయ తరహాలో ఆయుష్మాన్ భవ పేరుతో విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్ణయించిందని,సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమయ్యే ఆయుష్మాన్ భవ కార్యక్రమం డిసెంబర్ 31 వరకూ కొనసాగుతుందని దేశ వ్యాప్తంగా భారత రాష్ట్రపతి ద్రౌపది మూర్ము లో అధ్యక్షతన ఏర్పాటు వీడియో సమావేశంలో ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ నజిర్ పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా పెన్షన్లు పంపిణి చేసిన జీవిఎంసి డిప్యూటీమేయర్ కటుమూరి సతీష్



విశాఖపట్నం జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ :– స్థానిక జీవీఎంసీ 46 వార్డు సాంతినగర్ వార్డు అఫీస్ లో ,రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పేదవాడి అనేది లేకుండా ప్రతిష్టాత్మంగా ,ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు ఇస్తూ ,అందులో భాగంగా అవ్వ తాతలు వృద్ధులు వికాంగులు ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇస్తూ ,అందులో భాగంగా మిగతా అందలేని వారికి భాగంగా ,ఈరోజు నూతనంగా మంజూరైన పెన్షన్ల దారులకు పెన్షన్లు అందజేసిన జీవీఎంసీ డిప్యూటీమేయర్ కటుమూరి సతీష్ పెన్షన్లు పంపిణిచేసారు.ప్రజల్లో ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో ఆనంద భాష్పాలతో ప్రతి ఒక్కరు అభినందనలు తెలుపుతున్నారు మళ్లీ మళ్లీ జగన్మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరు సపోర్ట్ చేస్తామని హామీ ఇస్తున్నారు ఈ కార్యక్రమంలో పాల్గోన్నా ,బీ గోవింద్ ,కె చిన్నా,ఎన్ ఈశ్వరరావు, కె రామరావు,లావణ్య,కె శ్రీను,దూర్గభావని,జీ అప్పారావు,వి శ్రీను ,దేవి ,విజయలక్ష్మీ, పెన్షన్స్ లబ్ధిదారులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.

## తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు



తాండూర్ రూరల్ సెప్టెంబర్ 13 జనవాహిణి న్యూస్ :– తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకమండలి చైర్మన్ గా గద్దె వీణా శ్రీనివాసచారి, వైస్ చైర్మన్ గా తాండూర్ మండలం చింతలమిచ్చే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ ఉమాశంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా ఎంపికైన నాయకులకు మండల ప్రచార కార్యదర్శి వై ప్రవీణ్ కుమార్ గౌడ్ ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రతి కార్యకర్తకు సమచిత స్థానం కల్పిస్తూ పార్టీనీ ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించే మనస్తత్వం కలిగిన నాయకుడు పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి రైతుల పక్షాన నిలవాలని ఆకాంక్షించారు.అలాగే తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆదర్శవంతంగా నిలుపుతారని పేర్కొన్నారు.

## ఏం అభివృద్ధి చేశారని! ఓట్లు అడగడానికి వస్తున్నారు?

– బీఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష



పెద్దపల్లి సుల్తానాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ :– సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో 38వ రోజు మన ఊరు – మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష హాజరై గడపగడపకు ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల దోపిడిని ఎండగాడుతూ, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ బీఎస్పి ప్రభుత్వం లోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుంచి దోచుకున్న సొమ్ముతో ప్రజల్ని మభ్య పెట్టడానికి గ్రామాల్లోకి వస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి ప్రజలకు గత తొమ్మిది సంవత్సరాలలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు? ప్రజలే ఇంకా ఈ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చెప్పే మాయ మాటలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. గత 38 రోజుల నుండి 75 గ్రామాలలో ప్రతి ఇంటింటిని సందర్శించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్లగోపాల్ యాదవ్, అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఆముదల అరుణ, సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, బీఎస్పీ నాయకులు, సింగసాని అనిల్,రోహిత్ , మనోహర్, ఎలుగం రామస్వామి, ఏలుగం రాకేశ్, ఎలేగేటి సదానందం, అల్లేపు శృతి, బివిఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్, బీవిఫ్ టీం, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం - తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

– సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించాలి


–వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 13 జనవాహిని ప్రతినిధి :– జిల్లాలో గణేష్ నిమజ్జనం, తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని విజయవంతం గా నిర్వపి ~ంచాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారుబుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి గణేష్ నిమజ్జనం, జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోనేల అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు.నిమజ్జనం ప్రాంతాలలో బ్యారికెడింగ్, లైటింగ్, క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.విగ్రహాల తరలింపు మార్గాలలో పైన వైర్లు, చెట్లు అడ్డు రాకుండా తొలగించాలని, వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జనం వద్ద త్రాగునీటితో పాటు, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు.ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నిమజ్జనం వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిమజ్జనం వద్ద ఫైర్ డిపార్ట్మెంట్, మెడికల్ డిపార్ట్మెంట్ అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించుకుని రెవెన్యూ పోలీస్ ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ శాఖలు సమన్వయంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.జిల్లా ఎస్పీ కోటి రెడ్డి మాట్లాడుతూ, మండపాల వద్ద, నిమజ్జనం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు లేవని తెలుపుతూ, తాండూర్ లో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎక్కువ మంది పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. నవరాత్రులలో భాగంగా శబ్ద కాలుష్యం లేకుండా చూడాలన్నారు.నిమజ్జనం వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, మతపరమైన సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంఈనెల 17న (ఆదివారం) జాతీయ సమైక్యత దినోత్సవంను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు జాతీయ జెండాను ముఖ్య అతిథి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొనాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, త్రాగునీరు పారిశుద్ధ్యంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ లాల్ సింగ్, డిపిఓ తరుణ్ కుమార్, జిల్లా విద్యాధికారి పాల్వాన్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న జరిగే టెట్ అర్హత పరీక్షకు అన్ని ఏర్పాట్లు.....25 పరీక్ష కేంద్రాలు-

పేపర్ -1కు7565 పేపర్ -2 కు3846 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు



కారాబాద్ జిల్లా సెప్టెంబర్ 13 జనవాహిని ప్రతినిధి :– 15.09.2023 నాడు జరగబోయే టెట్ – 2023 అర్హత పరీక్షకు సంబంధించి వికారాబాద్ జిల్లాలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలలో పేపర్ – 1 కు 5765 మంది, అలాగే పేపర్ – 2 కు 3846 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.పరీక్ష రాయబోయే అభ్యర్థులు ఈనెల 15 నాడు ఉదయం 9:30 గంటలలోపు పరీక్ష హాలులోకి, అలాగే మధ్యాహ్నం జరగబోయే పరీక్షకు 2.30 నిమిషాల్లోపు మాత్రమే అనుమతించడం జరుగుతుంది ఒక్క నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతించబడదని, అభ్యర్థులు ఎవరు కూడా పరీక్షల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు సెల్ ఫోన్ లను తీసుకురాకూడదన్నారు.పరీక్ష హాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన యాక్ట్ 25/97 ప్రకారం శిక్షార్హులు అవుతారు. టెట్ –2023 పరీక్షకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉన్నచో 08416 – 254964 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయగలరు.పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని, సంబంధిత అధికారులందరికీ సమావేశాన్ని నిర్వహించి పరీక్షను పకడ్బందీగా నిర్వహించుటకు గాను అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నట్లు, పలు రకాల సూచనలు ఇచ్చినట్లుగా జిల్లా కలెక్టర్ తెలియజేయడం జరిగింది.

## బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

– ఈనెల 16న జరిగే బీఎస్పీ సభను విజయవంతం చేయాలి

–తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ లకు ఘన స్వాగతం పలకాలి

–తాండూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ దొరిశెట్టి సత్యమూర్తి




తాండూరు సెప్టెంబర్ 14 జనవాహిణి ప్రతినిధి :– ఈ నెల 16న బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తాండూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ దొరిశెట్టి సత్యమూర్తి పేర్కొన్నారు.బుధవారం బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న తాండూరు పట్టణంలోని కొడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో బిఎస్పీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతం ముఖ్య అతిథులుగా విచ్చేయున్నారని పేర్కొన్నారు.ఈ సభకు చంద్రశేఖర్ ముదిరాజ్ అభిమానులు,బహుజనులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.మొదటి సారి తాండూర్ కు విచ్చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఘన స్వాగతం పలుకుతూభారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ కూడా అధిక సంఖ్యలో వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా మైనార్టీ నాయకులు అంజాద్ అలీ భాష, నాయకులు అరుణ్ రాజ్ అఖిల్ బాబా, పాండు ,కృష్ణయ్య గౌడ్, మక్సుద్, అశ్వాక్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి మరియు కుటుంబ పాలన పై కొనసాగుతున్న బీజేపీ పోరాటం



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :– తెలంగాణ ఉద్యమంలో భాగంగా 'మన ఉద్యోగాలు మనకే' అని హామీలిచ్చి వాటిని నిజం చేయడంలో విఫలమైన అసమర్థ కేసీఆర్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్,ధర్నా చౌక్ లో బిజెపి తెలంగాణ 24 గంటల ఉపవాస దీక్షలో కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారు,మరియు రాష్ట్ర నాయకులతో కలసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ఆర్జీ-3 & ఏపిఏ ఏరియాలో పర్యటించిన మార్కెటింగ్ & ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జిఎం లు



పెద్దపల్లి రామగిరి జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ :– సింగరేణి సంస్థ లో మార్కెటింగ్ జీఎం గా పదవి బాధ్యతలను స్వీకరించిన జి. దేవేందర్,జీ ఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కే.సాయి బాబులు బుధ వారము ఆర్జి–3 %డ% ఏపిఏ ఏరియాల్లో పర్యటించారు. వారిని జిఎం కార్యాలయము నందు జరిగిన కార్యక్రమంలో జిఎం ఏపీఏ కే. వెంకటేశ్వర్లులతోపాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జీ ఎం ఏ పి ఏ శ్రీ కే . వేంకటేశ్వర్లు తోపాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఏ ఎల్ పీ, ఓసి –1, ఓ సి –2 ఉపరితల గనులలో నడుస్తున్న పనులు, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలు, యంత్రాల వినియోగం, వాటి పనితీరు మొదలగు అంశాలపై చర్చించారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి తగిన చర్యలను చేపట్టాలని అన్నారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతా రామం,ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ.రఘురాం,పర్చజ్ పీ. డీ.సుధాకర్, నాణ్యత అధికారి బి.వి. సత్య నారాయణ లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి



పెద్దపల్లి మహదేవ్ పూర్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ :– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మహాదేవపూర్ మడలం బొమ్మపుర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండం నరేందర్ రెడ్డి రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ , పి ఏ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ ఇంఛార్జి కేదారి గీత, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మండల యూత్ అధ్యక్షులు అలిం ఖాన్,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు కారెంగుల బాపు రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు , కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, యూత్ అధ్యక్షులు రేవెళ్ళి రాజశేఖర్, లడ్డు, నలిమెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.